# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 51 పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం - 17- ఫిబ్రవరి- 2025


## సీఎం రేవంత్‌కి బీజేపీ ఎంపీ సవాల్



- సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఓల్డ్ సిటీలో అడుగుపెట్టగలరా?
- భారతదేశాన్ని కాషాయమయం చేయటమే తన లక్ష్యమని ఆయన స్పష్టం
- ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.

నిజామాబాద్, ఫిబ్రవరి 16: హైదరాబాద్ మహానగరంలోని అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేస్తోన్న హైడ్రాను.. ఓల్డ్ సిటీలో అమలు చేయగలరా ? అంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌ను నిజామాబాద్ ఎంపీ డి. అర్వింద్ కుమార్ సవాల్ చేశారు.

## బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై
# కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్

- బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు ఒకేతాను ముక్కలని ఆరోపించారు.
- ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం
- సీఎం రేవంత్ రెడ్డి మాటలతోనే పబ్బం గడుపుతున్నారని విమర్శించారు.
- రేవంత్ ప్రభుత్వం వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.



వివరాలు 2లో..

హైదరాబాద్: ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కులమేంటీ..? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు ఒకేతాను ముక్కలని ఆరోపించారు. ఇవాళ(ఆదివారం) వరంగల్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. గుడ్డెద్దు చేనులో పడినట్లుగా

## నిర్లక్ష్యం, నిర్వహణ లోపం వల్లే
# - ఢిల్లీ తొక్కిసలాటపై విపక్షాలు ఫైర్

- ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18మంది మృతి
- కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డ విపక్షాలు
- "తొక్కిసలాట ఘటన మరోసారి రైల్వే శాఖ వైఫల్యాన్ని, ప్రభుత్వ అసమర్థతను ఎత్తి చూపింది.



ఢిల్లీ : ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటపై కేంద్ర ప్రభుత్వంపై విపక్షాలు మండిపడ్డాయి. రైల్వేశాఖ నిర్లక్ష్యంతోనే తొక్కిసలాట జరిగిందని కాంగ్రెస్ ఆరోపించింది. మహా కుంభమేళా కోసం ప్రయాగ్?రాజ్?కు భారీ సంఖ్యలో భక్తులు వెళ్తున్నందున రైల్వే స్టేషన్?లో మెరుగైన ఏర్పాట్లు చేసి ఉండాల్సిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్టు చేశారు.

### 'ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం వల్లే!'

"తొక్కిసలాట ఘటన మరోసారి రైల్వే శాఖ వైఫల్యాన్ని, ప్రభుత్వ అసమర్థతను ఎత్తి చూపింది. నిర్వహణ లోపం, నిర్లక్ష్యం కారణంగానే అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. తొక్కిసలాటలో అనేక మంది మరణించడం, గాయపడటం చాలా బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి." అని ఎక్స్?లో రాహుల్ పోస్ట్ చేశారు.

### మృతుల సంఖ్యను వెల్లడించండి : ఖర్గే

తొక్కిసలాట మరణాల సంఖ్యను దాచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. "తొక్కిసలాటలో చాలా మంది మరణించారనే వార్తలు నన్ను బాధించాయి. ఢిల్లీ రైల్వే స్టేషన్?లో తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి

## 42 మంది కార్మికులను
# చిదిమేసిన బంగారు గని



- ఆఫ్రికా దేశం మాలిలో దుర్ఘటన
- ఒక్కసారిగా విరిగిపడిన కొండచరియలు
- తప్పించుకునేలోపే మృత్యువాత పడిన కార్మికులు

ఓ బంగారు గని కుప్పకూలిన ఘటన ఆఫ్రికా దేశం మాలిలో చోటుచేసుకుంది.

## త్వరలోనే ఏపీ అసెంబ్లీ సమావేశాలు



- ఈ సమావేశాల్లో సచివాలయ ఉద్యోగులపై ప్రకటన చేసే అవకాశం
- రేపు సచివాలయ ఉద్యోగుల సంఘాలతో మంత్రి బాలవీరాంజనేయస్వామి సమావేశం

అమరావతి : ఏపీలో గత ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను, వాలంటీర్ల నియామకాలు జరిపిన సంగతి తెలిసిందే. ఎన్నికల ముందు వాలంటీర్లు పెద్ద సంఖ్యలో

## సంతాపం వ్యక్తం చేసిన జగన్



- నటి, నిర్మాత కృష్ణవేణి కన్నుమూత
- సినీ రంగానికి తీరని లోటు అని వెల్లడి

అలనాటి సినీ నటి, నిర్మాత, నేపథ్య గాయని కృష్ణవేణి కన్నుమూయడంపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. నటిగా, నిర్మాతగా, గాయనిగా ఖ్యాతి పొంది,

## ప్రయాగ్ రాజ్‌కు మంత్రి నారా లోకేశ్..



అమరావతి: ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఉత్తర్ ప్రదేశ్ లో పర్యటించనున్నారు. రేపు (సోమవారం) మహాకుంభమేళా కు మంత్రి లోకేశ్ వెళ్లనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారు అయ్యింది. సోమవారం ఉదయం ఏడు గంటలకు హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రయాగ్ రాజ్‌కు మంత్రి లోకేశ్ చేరుకుంటారు. అనంతరం రోడ్డుమార్గాన పవిత్ర సంగమం వద్ద వెళ్లనున్నారు. అక్కడ కుంభమేళాలో పాల్గొన్ని మంత్రి లోకేశ్ పుణ్యస్నానాలు ఆచరించనున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రయాగ్ రాజ్ విమానాశ్రయం నుంచి వారణాసికి బయలుదేరుతారు. వారణాసి చేరుకున్న తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం తిరిగి రాత్రి 8 గంటలకు వారణాసి నుంచి విజయవాడకు విమానంలో బయలుదేరుతారు. గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న తర్వాత రోడ్డుమార్గాన ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

## ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు...
# నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

- ఉభయ గోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు
- ఫిబ్రవరి 27న పోలింగ్... మార్చి 3న ఓట్ల లెక్కింపు
- నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం



ఏపీలో త్వరలో తూర్పు గోదావరి-పశ్చిమ గోదావరి... ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుండగా, మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు. కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఎన్నిక మనకు పరీక్ష వంటిదే... అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధించాలి అని స్పష్టం చేశారు. నేతలు క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుని ఓటర్లను చైతన్యపరచాలని సూచించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి 93 శాతం స్ట్రయిక్ రేట్ తో విజయం అందించారని... ప్రజల నమ్మకం నిలబెట్టుకునేందుకు నిత్యం పనిచేస్తున్నామని అన్నారు. వ్యవస్థలను చక్కదిద్ది, పాలనలో స్పష్టమైన మార్పు తెచ్చామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీల మేరకు యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామని, త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను చెల్లించామని చంద్రబాబు వెల్లడించారు.

## ఏపీలో ప్రభుత్వ కొలువుల జాతర షురూ..
## ఉద్యోగాల భర్తీపై మంత్రి నిమ్మల ఏమన్నారంటే..

- చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ
- విద్యా సంవత్సరానికి ముందుగానే ఉపాధ్యాయ పోస్టుల నియమకాలు పూర్తి చేస్తామని హామీ
- ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజార్టీ ఇవ్వాలని పట్టభద్రులకు విజ్ఞప్తి
- మత్స్యకారులకు జీవన మృతి నిమిత్తం రూ.20 వేలు అందజేస్తామని ప్రకటించారు.



పశ్చిమగోదావరి జిల్లా (పాలకొల్లు) : వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నీటిపారుదల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీపై తొలి సంతకం చేశారని గుర్తుచేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియగానే మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో డీఎస్సీ విడుదల చేసి, వచ్చే విద్యా సంవత్సరానికి ముందుగానే ఉపాధ్యాయ పోస్టుల నియమకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

### నిరుద్యోగులను మోసం చేసిన జగన్..

ఇవాళ(ఆదివారం) పాలకొల్లులో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయాన్ని కోరుతూ మంత్రి రామానాయుడు ప్రచారం నిర్వహించారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయం కోసం అంతా కృషి చేయాలని కోరారు. శాసనమండలిలో ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజార్టీ ఇవ్వాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల

## ఉక్కు పరిశ్రమల క్రికెట్ టోర్నీ విజేతగా వైజాగ్ స్టీల్ ప్లాంట్... అభినందనలు తెలిపిన సీబీఐ మాజీ జేడీ



- దేశంలోని ఉక్కు పరిశ్రమల మధ్య క్రికెట్ టోర్నీ
- వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఛాంపియన్ గా నిలవడం పట్ల లక్ష్మీనారాయణ స్పందన
- ఇదే స్ఫూర్తిని స్టీల్ ప్లాంట్ పునర్వైభవం కోసం ఉపయోగించాలని సూచన

దేశంలోని ఉక్కు పరిశ్రమలకు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో వైజాగ్ స్టీల్ ప్లాంట్ విజేతగా నిలిచింది. ఇంటర్ స్టీల్ ప్లాంట్స్ క్రికెట్ టోర్నీ ఫైనల్ విశాఖ స్టీల్ ప్లాంట్ జట్టు

## ఢిల్లీ కొత్త సీఎంపై నిరీక్షణకు తెర..
# బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ సమావేశం ఫిక్స్

- ఢిల్లీ సీఎం ఎవరనే సస్పెన్స్‌కు మరో 2-3 రోజుల్లో తెరపడే అవకాశం ఉందని
- 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను బీజేపీ గెలుచుకోగా, గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేని హవా
- ఒకటి రెండ్రోజుల్లో కీలకమైన పార్లమెంటరీ సమావేశం



న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించినప్పటికీ కొత్త సీఎం ఎవరనే విషయంలో నిరీక్షణ కొనసాగుతోంది. అయితే ఈ నిరీక్షణకు ఫిబ్రవరి 17వ తేదీ సోమవారంనాడు తెరపడే అవకాశం ఉంది. మధ్యాహ్నం 3 గంటలకు కీలకమైన బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ సమావేశం జరుగనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. కొత్తగా ఎన్నికైన 48 మంది బీజేపీ ఎమ్మెల్యేలు పార్టీ శాసనసభాపక్ష నేతను ఎందుకునేందుకు ఢిల్లీలోని పార్టీ కార్యాలయంలో సమావేశమవుతున్నట్టు పేర్కొన్నాయి.

దేశంలో బాధ్యతాయుతమైన సమాజం హిందూ సమాజమే

కాగా, ఢిల్లీ సీఎం ఎవరనే సస్పెన్స్‌కు మరో 2-3 రోజుల్లో తెరపడే అవకాశం ఉందని బీజేపీ ఎంపీ యోగేంద్ర చందోలియా శనివారంనాడు తెలిపారు. ఒకటి రెండ్రోజుల్లో కీలకమైన పార్లమెంటరీ సమావేశం జరుగుతుందని, అనంతరం దీనిపై స్పష్టత వస్తుందని తెలిపారు. దాదాపు 27 ఏళ్ల నిరీక్షణకు తెరపడి ఫిబ్రవరి 5న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను బీజేపీ గెలుచుకోగా, గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేని హవా సాగించిన ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు పలువురు కీలక నేతలు ఓటమి చవిచూడగా, మాజీ ముఖ్యమంత్రి అతిషి మాత్రం తన సీటును నిలబెట్టుకున్నారు.

## ఎన్టీఆర్ ను వెండితెరకు పరిచయం చేసి కృష్ణవేణి
# ప్రత్యేక గుర్తింపు పొందారు: పవన్ కల్యాణ్

- పాత తరం నటి, నిర్మాత కృష్ణవేణి కన్నుమూత
- ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానంటూ పవన్ ప్రకటన
- కృష్ణవేణి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని వెల్లడి



పాత తరం నటి, నిర్మాత కృష్ణవేణి కన్నుమూసిన సంగతి తెలిసిందే. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తొలి మహిళా నిర్మాతగా గుర్తింపు పొందిన కృష్ణవేణి గారు తుదిశ్వాస విడిచారని తెలిసి చింతించానని వెల్లడించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. నటిగా, గాయనిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా కృష్ణవేణి గారు బహుముఖ ప్రజ్ఞ చాటుకున్నారని కొనియాడారు. ఎన్టీఆర్ ను, ఘంటసాలను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేయడం ద్వారా కృష్ణవేణి ప్రత్యేక గుర్తింపు పొందారని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# త్వరలోనే ఏపీ అసెంబ్లీ సమావేశాలు

మొదటి పేజి తరువాయి

రాజీనామాలు చేయడంతో, ఇప్పుడు వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను ప్రభుత్వంలోని ఇతర శాఖల్లోకి తీసుకోవాలన్న ప్రతిపాదన ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చాక... మూడు కేటగిరీల కింద సచివాలయాలకు కేటాయించిన ఉద్యోగులు పోను, ఇంకా 40 వేల మంది ఉద్యోగులు మిగిలినట్టు తెలుస్తోంది. వారిని వివిధ ప్రభుత్వ శాఖల్లోకి తీసుకునేందుకు కసరత్తులు జరుగుతున్నాయి. త్వరలోనే ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనుండగా... ఈ సమావేశాల్లో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై ప్రభుత్వం కీలక ప్రకటన చేయనుంది. ఈ నేపథ్యంలో, రేపు (ఫిబ్రవరి 17) మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘాలతో సమావేశం కానున్నారు. ఆయా సంఘాల నుంచి వినతులు, సూచనలు స్వీకరించనున్నారు. దీనిపై నివేదిక రూపొందించనున్నారు. ఈ నివేదిక ఆధారంగా అసెంబ్లీలో ప్రకటన ఉంటుంది.

### ఉక్కు పరిశ్రమల క్రికెట్ టోర్నీ విజేతగా వైజాగ్ స్టీల్ ప్లాంట్...

# అభినందనలు తెలిపిన సీబీఐ మాజీ జేడీ

మొదటి పేజి తరువాయి

5 వికెట్ల తేడాతో సేలం స్టీల్ ప్లాంట్ టీమ్ ను ఓడించింది. బొకారోలో జరిగిన ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన సేలం స్టీల్ ప్లాంట్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 128 పరుగులు చేసింది. అనంతరం, 129 పరుగుల లక్ష్యాన్ని వైజాగ్ స్టీల్ ప్లాంట్ జట్టు కేవలం 5 వికెట్లు కోల్పోయి 16 ఓవర్లలోనే ఛేదించింది. దీనిపై సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధినేత వీవీ లక్ష్మీనారాయణ స్పందించారు. టీ20 ఇంటర్ స్టీల్ ప్లాంట్స్ ఛాంపియన్ షిప్ లో విజేతగా నిలిచిన వైజాగ్ స్టీల్ ప్లాంట్ క్రికెట్ జట్టుకు అభినందనలు అంటూ ట్వీట్ చేశారు. "ఈ ఘనవిజయం వారి అంకితభావానికి, సమష్టి కృషికి, గెలుపు స్ఫూర్తికి నిదర్శనం. ఇదే పట్టుదల, దృఢసంకల్పంతో... క్రికెట్ టీమ్ అందించిన ఉత్తేజాన్ని వైజాగ్ స్టీల్ ప్లాంట్ సీఎండీ, ఎగ్జిక్యూటివ్ అధికారులు, కార్మికులు పరిశ్రమ పునర్వైభవం కోసం ఉపయోగించాలి. అందివచ్చిన అవకాశాన్ని సంఘటిత శక్తితో, అకుంఠిత దీక్షతో, వ్యూహాత్మక ప్రణాళికతో సద్వినియోగం చేసుకుంటే విజయవంతమైన ఫలితాలు సాధించవచ్చు. ఈ సందర్భంగా యావత్ వైజాగ్ స్టీల్ ప్లాంట్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అంటూ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

# సీఎం రేవంత్‌కి బీజేపీ ఎంపీ సవాల్

మొదటి పేజి తరువాయి

సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఓల్డ్ సిటీలో అడుగుపెట్టగలరా? అని సూటిగా ఆయన్ని సూటిగా ప్రశ్నించారు. ఆదివారం నిజామాబాద్‌లో ఎంపీ అర్వింద్ కుమార్ మాట్లాడుతూ.. హిందూ, ముస్లింలలో ఎవరి వల్ల అధికంగా ఆదాయం వస్తుందో చెప్పాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ భూ స్థాపితమైందని చెప్పారు. ఆ పార్టీ అధినేత కేసీఆర్ శకం.. సైతం ముగిసిందన్నారు. భారతదేశాన్ని కాషాయమయం చేయటమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మరికొద్ది రోజుల్లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు ఓటేయటం బాధ్యతగా భావించాలని ఈ సందర్భంగా ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. సీఎం హోదాలో రేవంత్ రెడ్డి కులాల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. మోడీని విమర్శించే స్థాయి సీఎం రేవంత్ రెడ్డికి లేదన్నారు. హామీలు తీర్చలేక రేవంత్ ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావటం లేదని ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని ఎంపీ అర్వింద్ గుర్తు చేశారు. ఇక బీజేపీ ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ సైతం నిజామాబాద్‌లో మాట్లాడుతూ.. మరికొద్ది రోజుల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయని.. అయితే ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులు కరువయ్యారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఈ ఎన్నికలు... రాష్ట్ర రాజకీయాల్లో మలుపు కాబోతోందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితమైందన్నారు. దేశమంతా బీజేపీ గాలి వీస్తోందని తెలిపారు. ఉద్యోగాలు సైతం ఇవ్వని కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగులు ఎందుకు ఓట్లెయ్యాలని ప్రశ్నించారు. అంతేకాదు.. టీచర్లకు డీఏలు, పీఆర్సీలు ఇవ్వలేదన్నారు. అలాంటి వారు.. ఓట్లు ఎలా అడుగుతారంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి టైం పాస్ పాలన చేస్తున్నారని మండిపడ్డారు. కులాల మధ్య చిచ్చు పెడుతూ.. కుల రాజకీయలు చేస్తున్నారని మండిపడ్డారు. కులగణనతో బీసీల పొట్టగొడుతున్నారన్నారు. ముస్లింల కోసమే ఈ కుల గణన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వానికి కుల గణనపై చిత్తశుద్ధి లేదన్నారు. అందుకే రీ సర్వే చేస్తున్నారంటూ ఎంపీ బీజేపీ డి. అర్వింద్ కుమార్ ఆరోపించారు.

# 42 మంది కార్మికులను చిదిమేసిన బంగారు గని

మొదటి పేజి తరువాయి

ఈ దుర్ఘటనలో 42 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మాలి దేశంలోని తూర్పు ప్రాంతంలో ఉన్న ఈ గని కొందరు చైనా జాతీయులు నిర్వహణలో ఉంది. ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడడంతో కార్మికులు తప్పించుకోలేకపోయారు. కొన్ని రోజుల వ్యవధిలోనే మాలి దేశంలో జరిగిన రెండో ప్రమాదం ఇది. గత నెల 29న కౌలికోరో ప్రాంతంలో ఉన్న ఓ బంగారు గని కూలిపోయిన ఘటనలోనూ ప్రాణనష్టం జరిగింది. మాలి దేశం ఆఫ్రికాలోని మూడో అతి పెద్ద బంగారం ఉత్పత్తిదారుగా ఉంది. ఇక్కడి జనాభాలో 10 శాతం కంటే ఎక్కువమంది గనులపై ఆధారపడి మనుగడ సాగిస్తున్నారు. గతేడాది కూడా మాలిలో ఓ బంగారు గని కుప్పకూలి 70 మంది మృత్యువాతపడ్డారు. ఇక్కడి గనుల్లో చాలా వరకు అనుమతులు లేనివే ఉంటాయని తెలుస్తోంది.

# సంతాపం వ్యక్తం చేసిన జగన్

మొదటి పేజి తరువాయి

ప్రతిష్ఠాత్మక రఘుపతి వెంకయ్య అవార్డు అందుకున్న కృష్ణవేణి మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నట్టు జగన్ వెల్లడించారు. "కృష్ణవేణి అనేక భాషల్లో నటించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరొందారు. నటిగా తనదైన ముద్రవేసిన ఆమె మృతి సినీ రంగానికి తీరని లోటు. అనేక గొప్ప చిత్రాలు నిర్మించి నిండు నూరేళ్లు సంపూర్ణంగా జీవించి పరమపదించిన ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అంటూ జగన్ పేర్కొన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికలపై సీఎం చంద్రబాబు సమీక్ష..

# కూటమి నేతలకు ఏం చెప్పారంటే..

అమరావతి: ఫిబ్రవరి 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించేలా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన స్ట్రైక్ రేట్ రిపీట్ అవ్వాలని కూటమి నేతలకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రతి ఎన్నిక పరీక్షవంటిదేనని, కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా ప్రతిఒక్కరూ కష్టపడాలని సూచించారు. 2024 ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమిని రాష్ట్ర ప్రజలు గెలిపించారని, ఆ దిశగా ఇప్పుడూ ముందుకెళ్లాలని కోరారు. ఉమ్మడి గుంటూరు-కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం కోసం మూడు పార్టీల అభ్యర్థులూ కలిసికట్టుగా పనిచేయాలి. క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవాలి. ఓటర్లను చైతన్యపరచాలి. 2024 ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి ప్రజలు తీర్పునిచ్చారు. అలాంటి గెలుపు కోసం కృషి చేయాలి. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇంకా 10 రోజులు మాత్రమే సమయం ఉంది. మూడు పార్టీల నేతలు నిత్యం సమన్వయంతో ఉండాలి. నేతలు కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా విజయం కోసం పని చేయాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చే మెజారిటీ సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన దాని కంటే మెరుగ్గా ఉండాలి. ఆంధ్రప్రదేశ్ ప్రజలు మనకు పట్టం కట్టారు. వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రతిరోజూ పని చేస్తున్నాం. వ్యవస్థలను గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించాం. పాలనలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చాం. బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారుల్లో నమ్మకం కల్పించాం. దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. దీని ద్వారా 4



లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్రమంతటా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి నెలా 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. గత ప్రభుత్వం విద్యార్థులకు బకాయిపెట్టిన ఫీజురీయింబర్స్‌మెంట్‌లో రూ.780 కోట్లు చెల్లించాం. ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదీనే డబ్బులు చెల్లిస్తున్నాం. విద్యావంతులైన మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఆదాయ మార్గాల కల్పనకు ఆలోచనలు చేస్తున్నాం. ఇవన్నీ 8 నెలల్లోనే కూటమి ప్రభుత్వం చేపట్టింది. చేసిన మంచి కార్యక్రమాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కూటమి నేతలపై ఉందని" చెప్పారు.

### ఏపీలో ప్రభుత్వ కొలువుల జాతర షురూ..

# ఉద్యోగాల భర్తీపై మంత్రి నిమ్మల ఏమన్నారంటే..

మొదటి పేజి తరువాయి

రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ...ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ అంటూ జగన్ నిరుద్యోగులను మోసం, దగా చేశారని మంత్రి రామానాయుడు విమర్శించారు.



**మత్స్యకారులకు వరం..**

వైసీపీ హయాంలో ఉపాధ్యాయులను మద్యం షాపుల దగ్గర విధులకు పెట్టారని ధ్వజమెత్తారు. సముద్రంలో చేపల వేట నిషేధిత రోజుల్లో ఏప్రిల్ మాసం నుంచి మత్స్యకారులకు జీవన భృతి నిమిత్తం రూ.20 వేలు అందజేస్తామని ప్రకటించారు. మే నెలలో రైతులకు రూ.20 వేలు చొప్పున అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయబోతున్నామని అన్నారు. జూన్ నెల విద్యా సంవత్సరానికి ముందు నుంచే తల్లికి వందనం కార్యక్రమం ఏపీలో అమలు చేస్తామని మంత్రి రామానాయుడు హామీ ఇచ్చారు.

**జగన్ అరాచక శక్తి ..**

రాజధాని అమరావతి, పోలవరం వంటి ముఖ్య ప్రాజెక్టుల పునర్నిర్మాణం, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల వంటివి కూటమి ప్రభుత్వ ఎనిమిది నెలల పాలనలో జరిగాయని గుర్తుచేశారు. వల్లభనేని వంశీ అంటేనే అరాచకత్వం, అవినీతి, గుండాయిజం అలాంటి వ్యక్తిని సమర్థిస్తున్న జగన్ కూడా ఒక అరాచక శక్తి అని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఏ పార్టీ క్షార్యాలయంపైన దాడి జరిగిన ఘటన లేదని.. కానీ వల్లభనేని వంశీ జాతీయ రహదారి పక్కన ఉన్న తెలుగుదేశం ఆఫీసును ఐదు గంటల పాటు తగులబెట్టారని మండిపడ్డారు. పార్టీ ఆఫీస్ దాడిపై ఫిర్యాదు చేసిన దళిత వ్యక్తిని కిడ్నాప్ చేసిన ఘనుడు వల్లభనేని వంశీ అని ధ్వజమెత్తారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చినా జగన్ బుద్ధి ఇంకా మారలేదని మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఢిల్లీ కొత్త సీఎంపై నిరీక్షణకు తెర..

# బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ సమావేశం ఫిక్స్

మొదటి పేజి తరువాయి

**ఢిల్లీ సీఎం ఎవరనే సస్పెన్స్‌కు మరో 2-3 రోజుల్లో తెరపడే అవకాశం ఉందని**

**70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను బీజేపీ గెలుచుకోగా, గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేని హవా**

**ఒకటి రెండ్రోజుల్లో కీలకమైన పార్లమెంటరీ సమావేశం**



న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించినప్పటికీ కొత్త సీఎం ఎవరనే విషయంలో నిరీక్షణ కొనసాగుతోంది. అయితే ఈ నిరీక్షణకు ఫిబ్రవరి 17వ తేదీ సోమవారంనాడు తెరపడే అవకాశం ఉంది. మధ్యాహ్నం 3 గంటలకు కీలకమైన బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ సమావేశం జరుగనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. కొత్తగా ఎన్నికైన 48 మంది బీజేపీ ఎమ్మెల్యేలు పార్టీ శాసనసభాపక్ష నేతను ఎందుకునేందుకు ఢిల్లీలోని పార్టీ కార్యాలయంలో సమావేశమవుతున్నట్టు పేర్కొన్నాయి.

దేశంలో బాధ్యతాయుతమైన సమాజం హిందూ సమాజమే

కాగా, ఢిల్లీ సీఎం ఎవరనే సస్పెన్స్‌కు మరో 2-3 రోజుల్లో తెరపడే అవకాశం ఉందని బీజేపీ ఎంపీ యోగేంద్ర చందోలియా శనివారంనాడు తెలిపారు. ఒకటి రెండ్రోజుల్లో కీలకమైన పార్లమెంటరీ సమావేశం జరుగుతుందని, అనంతరం దీనిపై స్పష్టత వస్తుందని తెలిపారు. దాదాపు 27 ఏళ్ల నిరీక్షణకు తెరపడి ఫిబ్రవరి 5న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను బీజేపీ గెలుచుకోగా, గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేని హవా సాగించిన ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు పలువురు కీలక నేతలు ఓటమి చవిచూడగా, మాజీ ముఖ్యమంత్రి అతిషి మాత్రం తన సీటును నిలబెట్టుకున్నారు.

# బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ పాలన ఉందని ఆక్షేపించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలతోనే పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు. కులగణనకు బీజేపీ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. 42శాతం రిజర్వేషన్లపై మొదట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులసంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు. అప్పుడు తమ నిర్ణయం చెబుతామని కిషన్‌రెడ్డి అన్నారు.



**క్వాలిటీ లేదు..**

బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. బయ్యారం ఐరన్ ఓర్‌లో క్వాలిటీ లేదని చెప్పారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరిపై తాము ఎలాంటి హామీ ఇవ్వలేదని అన్నారు. రేవంత్ ప్రభుత్వం వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి లేని విషయాలను కల్పించుకుని మాట్లాడుతున్నారని విమర్శించారు. వారానికి ఒకసారి ఢిల్లీకి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెద్దల దగ్గర హాజరువేయించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఇష్టం వచ్చినట్లుగా రేవంత్‌రెడ్డి మాట్లాడితే.. చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. రేవంత్ దృష్టి మరల్చినంత మాత్రాన ఇచ్చిన హామీలను తెలంగాణ ప్రజలు మరచిపోరని కిషన్‌రెడ్డి చెప్పారు.

**రేవంత్ ప్రభుత్వంపై వ్యతిరేకత..**

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరగలేని పరిస్థితి రాబోతోందని కిషన్‌రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఇలాగే వ్యతిరేకత వచ్చిందని.. అందుకే కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించిందని మండిపడ్డారు. అన్నివర్గాల ప్రజలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు పదేళ్లు పట్టింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ సమయంలోనే వ్యతిరేకత మూటగట్టుకుందని చెప్పుకొచ్చారు. నాడు ప్రతిపక్షమే ఉండకూడదని కేసీఆర్ భావించారని అన్నారు. ఏకంగా లెజిస్లేటివ్ కౌన్సిల్ మూలాన్నే దెబ్బతీశారని కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### నిర్లక్ష్యం, నిర్వహణ లోపం వల్లే'-

# దిల్లీ తొక్కిసలాటపై విపక్షాలు ఫైర్

సంఖ్య దాచడానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం చేసిన ప్రయత్నం చాలా సిగ్గుచేటు, ఖండించదగినది. మృతులు, గాయపడిన వారి సంఖ్యను ప్రభుత్వం వీలైనంత త్వరగా ప్రకటించాలి." అని ఖర్గే ఎక్స్?లో పోస్టు చేశారు.



**'ఆ విజువల్స్ భయంకరంగా ఉన్నాయి'**

ప్రభుత్వ అసమర్థత కారణంగానే తొక్కిసలాట ఘటన జరిగిందని కాంగ్రెస్ పార్టీ నేత కేసీ వేణుగోపాల్ ఎక్స్ వేదికగా ఆరోపించారు. "ఇది తీవ్ర విషాదకరం. దిల్లీ రైల్వే స్టేషన్ నుంచి వచ్చిన దృశ్యాలు భయంకరంగా ఉన్నాయి. కేంద్రం పర్యవేక్షణలో, దేశ రాజధానిలో ఇలాంటి ఘటన జరగడం పూర్తిగా ప్రభుత్వ అసమర్థతే. మరణించిన, గాయపడినవారి కచ్చితమైన గణాంకాలు ఎప్పుడు తెలుస్తాయి?. రద్దీ నియంత్రణకు చర్యలు ఎందుకు తీసుకోలేదు?. కుంభమేళా నేపథ్యంలో రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లను ఎందుకు నడపలేదు?" అని కేంద్ర ప్రభుత్వాన్ని కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు.

**నిర్వహణ లోపం వల్లేనన్న ఆప్**

దిల్లీ రైల్వే స్టేషన్?లో తొక్కిసలాట నిర్వహణ లోపం వల్లే జరిగిందని ఆప్ సైతం ఆరోపించింది. రద్దీ నియంత్రణ చర్యలు లేవడానికే ఇదొక స్పష్టమైన ఉదాహరణ అని విమర్శించింది. తొక్కిసలాటకు బాధ్యులను జవాబుదారీగా ఉంచాలని ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటన జరగకుండా తక్షణ సంస్కరణలను చేపట్టాలని కోరారు.

**లాలూ స్పందన**

రైల్వే శాఖ నిర్వహణ లోపం వల్లే తొక్కిసలాటలో 18 మంది ప్రాణాలు కోల్పోయారని ఆర్?జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోపించారు. "ఈ సంఘటన చాలా దురదృష్టకరం. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ ఘటనకు రైల్వే మంత్రి బాధ్యత వహించాలి" అని లాలూ విమర్శించారు.

**కమిటీ ఏర్పాటు**

మరోవైపు ఈ తొక్కిసలాటపై అత్యున్నత స్థాయి విచారణకు రైల్వే శాఖ ఆదేశించింది. ఈ క్రమంలో వేసిన విచారణ కమిటీకి ఇద్దరు ఉన్నత స్థాయి అధికారులను ఎంపిక చేసింది. ఉత్తర రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ నర్సింగ్ డియో, ఉత్తర రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ పంకజ్ గంగ్వార్ ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారని రైల్వే శాఖ ప్రకటించింది.

# గడ్డివాములు దగ్ధం కావడం బాధకరం



వేంపల్లె . : గడ్డివాములు దగ్ధం కావడం చాలా బాధకరమని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలో గడ్డి వాములు దగ్ధం కావడంతో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వీరబద్ర, మహమ్మద్, డక్కా రమేష్ లు వెళ్లి బాధితులను పరిశీలించడం జరిగింది. అలాగే ఘటనపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. బ్రతుకు దెరువు కోసం పెట్టుకున్న గడ్డి వాములను గుర్తు తెలియని వ్యక్తులు అగ్ని పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు. బాధితులకు పరిహారం వచ్చే విధంగా పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జి బిటెక్ రవి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని చెప్పారు. అధికారులు సకాలంలో స్పందించిన ఫలితం లేకుండా పోయిందని చెప్పారు.



# 18 నుంచి శ్రీరామ్ రెడ్డి తాగునీటి ప్రాజెక్టు కార్మికులు సమ్మెబాట

## -సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు



కూడేరు : శ్రీరామ్ రెడ్డి తాగునీటి ప్రాజెక్టులో పని చేస్తున్న కార్మికులు ఈనెల 18 నుంచి సమ్మె బాట పడుతున్నట్లు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు, కూడేరు తాగునీటి కార్మికులు తెలిపారు. ఆదివారం ఓబులు మండల పరిధిలోని పిఏబిఆర్ డ్యామ్ వద్ద ఏర్పాటైన శ్రీ రామ్ రెడ్డి తాగునీటి ప్రాజెక్టు వద్దకు వెళ్లి కార్మికులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరు నెలలుగా జీతాలు, 20 నెలలుగా పిఎఫ్ పెండింగ్లో ఉన్నాయన్నారు. పెండింగ్ లో ఉన్న జీతాలు పిఎఫ్, ఇమ్మని , ఇతర సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరిన స్పందించడం లేదన్నారు. అందుకే కార్మికులు తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం 18 నుంచి సమ్మె బాట పడుతున్నట్లు ఆయన తెలిపారు.

# ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన





పులివెందుల : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా స్థానిక శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పిల్లలు, పెద్దలు ఆటపాటలతో ప్రాంగణమంతా సందడిగా మారింది. శ్రీ కోలా ప్రసాద్ వారి సహకారంతో మాస్టర్ మనోహర్, మనూస్ డ్యాన్స్ అకాడమీ, కదిరి వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దేవాది దేవ గణపతి దేవ అంటూ సాగే ఈ పాటతో మొదలై కొండలలో నెలకొన్న కోనేటి రాయడు వాడు,గోదారి గట్టు మీద రామ సిలకవే, 'బుట్టబొమ్మ బుట్టబొమ్మ'ఓ పిల్లగా యంకటేషు తార్ మార్ తక్కర్ మార్ తదితెర పాటలకు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం ఏఓ సుధాకర్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు మాస్టర్ మనోహర్, కోలా ప్రసాద్, పరిపాలనా అధికారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సి. జి. ఆర్ గణిత ప్రతిభా పరీక్షకు అనూహ్య స్పందన



పులివెందుల : 312 మంది హాజరు పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల లోని సత్రం బడి లో నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల 7,8,9,10 వ తరగతుల విద్యార్థులకు ఆదివారం జరిగిన గణిత ప్రతిభా పరీక్షకు విశేష స్పందన లభించింది. మొత్తం 312 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరైనట్లు నిర్వాహక ప్రతినిధి ఎస్. దాదాపీర్ తెలిపారు.ఈ పరీక్షను పులివెందుల కు చెందిన ప్రవాస భారతీయులు చాపాటి మధుసూదన రెడ్డి ప్రతి యేటా తమ తండ్రి, దివంగత ప్రధానోపాధ్యాయులు చాపాటి గంగిరెడ్డి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నారు. విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమానికి పట్టణ సి. ఐ నరసింహులు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితాన్ని ప్రత్యేక శ్రద్ధ తో నేర్చుకోవాలని, గణితం నేర్చుకున్నవారికి మిగిలిన అంశాలు అన్నీ సులువుగా ఉంటాయని, వారే పోటీ పరీక్షలలో విశేషంగా రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో చాపాటి గంగిరెడ్డి సతీమణి,పులివెందుల, లింగాల, వేముల మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పదవతరగతి లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో రావులకొలను, హిమకుంట్ల, వెలిదండ్ల విద్యార్థులు జోషిక, పురందేశ్వరి, అరుణ్ కుమార్ రెడ్డి నిలిచి నగదు బహుమతులు గెల్చుకున్నారు. 9వ తరగతి లో నల్లచెర్వుపల్లె, వేంపల్లి బాలుర పాఠశాల, నాగులగుట్టపల్లె, హిమకుంట్ల, బ్రాహ్మణ పల్లె, పెద్దకుడాల, రావులకొలను విద్యార్థులు మొదటి మూడు బహుమతులు గెల్చుకున్నారు. 8వ తరగతిలో రమణప్పసత్రం, యర్రగుడిపల్లి, పులివెందుల బాలికల పాఠశాల విద్యార్థులు మొదటి మూడు స్థానాలలో నిలిచారు. 7 వ తరగతి లో పులివెందుల బాలికల పాఠశాల, తొండూరు, పెద్దకుడాల, కె. జి. బి. వి, వేముల విద్యార్థులు మొదటి మూడు స్థానాలలో నిలిచారు.ఇవే కాకుండా మొత్తంగా 53 బహుమతులు విద్యార్థులకు అందించడం విశేషం



## పులివెందుల శ్రీ రంగనాథ స్వామి చరిత్ర పుస్తకావిష్కరణ.



పులివెందుల : పులివెందులలో కొలువైన మధ్యరంగ క్షేత్రం గా పేరుగాంచిన శ్రీ రంగనాథ స్వామి చరిత్ర పుస్తకాన్ని ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకట రమణలు ఆదివారం ఆవిష్కరించారు. 1929లో కీ.శే.లగిశెట్టి వెంకటరమణయ్య రచించిన పులివెందుల చరిత్ర పుస్తకం ఆధారంగా సీనియర్ జర్నలిస్ట్ రచయిత అల్లం రంగనాయకులు రాయల్ తాను సేకరించిన చారిత్రక అంశాలను, మరిన్ని నూతన విషయాలను జతపరిచి నూతనంగా తీర్చిదిద్ది మళ్లీ పుస్తకాన్ని నూతనంగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పూలంగళ్ళ సర్కిల్ వద్ద ఉన్న శ్రీ రంగనాథ స్వామి కళ్యాణ మండపంలో ఆదివారం ఈ చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధీకర్ రెడ్డి మాట్లాడుతూ పులివెందులకు మూలాధారమైన శ్రీ రంగనాథ స్వామి వారి కథను ,అలాగే పులివెందుల చరిత్రను తెలియజేసే పుస్తకాన్ని రూపొందించిన రచయిత అల్లం రంగనాయకులు రాయల్ ను అభినందించారు. ఈ పుస్తకం తీసుకురావడానికి కృషిచేసిన కీర్తిశేషులు రచయిత లగిసేట్టి వెంకట రమణయ్య గారి మనుమళ్లు అయినటువంటి లగిశెట్టి వెంకట వివేకానందమూర్తి, తోటంశెట్టి జనార్దన్ బాబులను, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు లగిశెట్టి వెంకటరమణయ్య గారి మనుమడు లగిశెట్టి వివేకానందమూర్తి దంపతులు శ్రీ రంగనాథ స్వామి వారికి ఉత్సవ విగ్రహాలకు వెండి నామాలను బహుకరించారు. కార్యక్రమాల్లో ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణరాజ్ శర్మ, చల్ల నారాయణస్వామి, చల్లా చంద్రశేఖర్ నాయుడు, మాజీ చైర్మన్ పద్ధతి నారాయణ, ఆలయ పాలకమండలి సభ్యులు మాధవాచారి, మల్లికార్జున శెట్టి, సీనియర్ జర్నలిస్ట్ ఓం ప్రకాష్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీరంగని కళ్యాణం తరలివచ్చిన భక్తజనం

పులివెందుల **(కదిలించే వార్త) ఫిబ్రవరి 16 :** పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీదేవి భూదేవి, శ్రీ రంగనాథ స్వాముల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక పూలంగళ్ళ సర్కిల్లోని శ్రీ రంగనాథ స్వామి వారి కళ్యాణ వేదికపై ఆలయ అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో శాశ్వత ఉపాయదారులు చల్లా వంశీయులు పాల్గొనగా శాస్త్ర యుతంగా కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి చింతకుంట, ఈవో కొట్టే వెంకటరమణల పర్యవేక్షణలో వైభవంగా కళ్యాణ వేడుకలు జరిపించారు. ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ ,అర్చకులు శశిధర్ శర్మ ,నాగపనేంద్ర శర్మ రాజసింహ శర్మల నేతృత్వంలో స్వామివారికి కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతి ఏడాది పూలంగల సర్కిల్లో ఉన్నటువంటి శ్రీ రంగనాథ స్వామి వారి కళ్యాణ మండపంలో ఈ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా ఉభయదారులు, ప్రముఖుల పేర్లతో వేదార్చిన కార్యక్రమాలను చేశారు. కార్యక్రమాల్లో ఆలయ మాజీ చైర్మన్ పబ్బతి నారాయణ, ఓనిడా సుబ్బారెడ్డి, చల్లా నారాయణస్వామి, చల్ల చంద్రశేఖర్ నాయుడు, లక్కీ శెట్టి వివేకానందమూర్తి, తోటంశెట్టి జనార్దన్ బాబు శ్రీ రంగ్ నాథ ట్రస్టు చైర్మన్ అల్లం చిన్న రంగ నాయకులు, సీనియర్ పాత్రికేయులు ఓం ప్రకాష్, ఆలయ కార్యవర్గ సభ్యులు మాధవాచారి, మల్లికార్జున శెట్టి, దశరథ రామిరెడ్డి, శ్రీ సరస్వతి విద్యా మందిరం కార్యదర్శి మేడం దినేష్ కుమార్ గుప్తా, బ్యాటరీ ప్రసాద్ ,ఆకుల ప్రసాద్,మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## .రేపు శ్రీ రంగనాథ స్వామి (తేరుతిరునాళ్ల) బ్రహ్మరథోత్సవం.

శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం 17వ తేదీన బ్రహ్మరథోత్సవ కార్యక్రమం (తేరు తిరునాళ్లను) అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం పూజా కార్యక్రమాలు అనంతరం 10 గంటలకు రథోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమాల భక్తులు పెద్ద సంఖ్యల హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## .గజవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ రంగనాథ స్వామి.

పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం గజవాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పరవశించారు. రాత్రి శ్రీ రంగనాథ స్వామి గజవాహన రూరుడై పులివెందుల లో నగర పర్యటన చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాయ కర్పూరం సమర్పించారు.

# శ్రీకృష్ణదేవరాయుల 554జయంతి వేడుకలు



సింహాద్రిపురం : బలిసంఘం అధ్యక్షులు తుపాకుల రాఘవేంద్ర ఆధ్వర్యంలో సింహాద్రిపురం శ్రీకృష్ణదేవరాయుల 554జయంతి వేడుకలు సింహాద్రిపురం మండలంలో ఆదివారం బొడ్డయ్యపాలెం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా॥శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పాలాభిషేకం, పూలమా లలు వేసి బలిజ సంఘీయులు ఆ మహనీయుని స్మృతికి ఘనం గా నివాళులర్పించారు. అనంతరం తుపాకుల రాఘవేంద్ర మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవరాయలు విజయనగర సామ్రాజ్య చక్రవర్తి, తెలుగు ప్రబంధ కవి, సాహితీ సమరాంగణ సార్వభౌమునిగా ప్రఖ్యాతుడు. దేశభాషలందు తెలుగు లెస్స అంటూ తెలుగు భాష జాతి వైభవాన్ని ప్రపంచం నలుమూల లకు తెలియజేసిన విజయనగర సామ్రాజ్య మహా చక్రవర్తి .ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎస్.నాగ శంకర,వైస్ ప్రెసిడెంట్ ఇండ్ల రామకృష్ణ,డాక్టర్ సాయి,వై.సూర్యనారాయణ,వై.వెంకటనారాయణ, సాంబశివుడు, తుపాకుల రమణ,పి.శ్రీనివాస్ రావు, బలిజ సంఘీయులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ దేవరాయు జయంతి వేడుకలు



పులివెందుల : పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం ఆధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకృష్ణదేవరాయల 554 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలంగళ్ల సర్కిల్ సమీపంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పాలభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయులు విజయ నగర సామ్రాజ్య చక్రవర్తిగా ఉంటూ ఎన్నో ఆలయాలను నిర్మించి చరిత్రలో ఎక్కాడన్నారు. దేశబాషలందు తెలుగు లెస్స అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిఅని కొనియాడారు. ఆయన చూపిన బాటలో ముందుకు పోతూ సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాచనేని ఆంజనేయులు, మాజీ అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు, యూత్ ప్రెసిడెంట్ జగన్, ఉపకార్యదర్శి దరిమిశెట్టి బాబు, పూల రమేష్బాబు, సాగర్బాబు, వెంకటనారాయణ, వీరయ్య, చలపతి, వెంకటేష్, నక్కా బాలయ్య, నాగేంద్ర, అల్లం చిన్న రంగనాయకు, కృష్ణయ్య, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేకాలంకరణలో లక్ష్మీచెన్నకేశవస్వామి మూలవిరాట్

ఆలయ సమీపంలో భక్తుల సమూహం

వైభవంగా లక్ష్మీచెన్నకేశవస్వామి తిరునాల

పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు....





గార్లదిన్నె : గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామ సమీపంలోని పెన్నానది ఒడ్డున ఉన్న క్షేత్రపాద కొండ మీద వెలసిన లక్ష్మీచెన్నకేశవ, లక్ష్మీనరసింహా, శివపార్వతీ, సూర్యనారాయణ, సత్యనారాయణ, ఆంజనేయస్వామి, శింగరప్ప స్వాముల తిరునాల మాఘమాసం మూడవ ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. దేవాలయ ప్రాంగణంలోనూ, ప్రక్కనే ఉన్న పెన్నానది పరివాహక ప్రాంతంలోనూ పెద్దసంఖ్యలో భక్తులు కనువిందు చేశారు. ఆలయం వద్ద వెలసిన స్వాములకు వివిధ రకాల పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గార్లదిన్నె, శింగనమల, పామిడి మండలాలలోని గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తిరునాలకు తరలివచ్చి స్వాములను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో గాజులు, ఆటవస్తువులు, చెరుకు, అంగళ్ల వద్ద జనంతో కిక్కిరిసింది. మహిళలు గాజులు, పిల్లలు ఆటవస్తువులు, పెద్దలు తినుబండారాలు కొనుగోలు చేశారు. భక్తులకు ఎటువం అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.

# ఐచర్ ఢీకొని వ్యక్తి మృతి



సింగనమల మండలం పరిధిలోని నిదనవాడ గ్రామానికి చెందిన తప్పేట లక్ష్మీనారాయణ 40 సంవత్సరాలు ఆదివారం తెల్లవారుజామున ఆటోలో ఏనుముని తీసుకొని అనంతపురం వెళుతుండగా గార్లదిన్నె మండలం కణంపల్లి రాందాస్ పేట మధ్య ఐచర్ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది ఆయనకు ఇద్దరు కూతుర్లు ,ఒక కొడుకు భార్య ఉన్నారు కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ ఇంట్లో విషాదఛాయలు అలముకున్నాయి నిదన వాద గ్రామంశోక సముద్రంగా మారింది భర్త చనిపోవడంతో భార్య రోదనలు మిన్నంటాయి పిల్లల అర్ధనాదాలు పలువురిని కంటతడి పెట్టించాయి మంచి వ్యక్తి అందర్నీ ఆప్యాయతగా పలకరించే వ్యక్తి అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని గ్రామస్తులు వాపోయారు ప్రభుత్వం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు

# లింగాల తోటలలో పులి అడుగుజాడలు

లింగాల :లింగాల మండలంలో పలు గ్రామాలలో అదిగో పులి ఇదిగో పులి అంటున్న కూడా అటవీ అధికారులు మాత్రం అది మునుగుపిల్లి, ఐనా, అని రకరకాలుగా మభ్యపెడుతున్నారు. కానీ ఇటీవలే రామాపురం గ్రామంలో తోటలో పందులకు కరెంటు పెట్టి పులి చనిపోవడంతో పులి ఖచ్చితంగా లింగాల మండలం, సింహాద్రిపురం, ఇటీవల పులివెందుల ప్రాంతంలో కూడా తిరుగుతున్న అటవీ అధికారులు మాత్రం ఎటువంటి చలనం కూడా అటవీ అధికారులు పట్టించుకోవడం లేదు, ఆదివారం పులి అడుగుజాడలు. లింగాల మండల గ్రామంలో పులి అడుగుజాడలు కనిపించాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. లింగాల గ్రామంలో చౌడమ్మ చేలు అనే పొలాల్లో కనిపించాయని రైతులు తెలిపారు. ఒక పెద్ద పులి 2 చిన్న పులి పిల్లలు అడుగుజాడలు కనిపించాయని రైతులు తెలిపారు. లింగాల గ్రామానికి చెందిన వాసుదేవ రెడ్డి అనే రైతు పొలం లోని అరటి తోటలో అడుగుజాడలు కనిపించాయని రైతు అన్నారు. ఫారెస్ట్ అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకుని పులి అడుగుజాడలు గుర్తించి వాటిని అందించాలని రైతులు కోరుతున్నారు. రైతులు తోటల పొలాలలో పూర్తిగా అరటి తోటలో ఉన్నందున రైతుల భయాందోళనలకు గురవుతున్నారు.

# మూడు మండలాల వారు అప్రమత్తంగా ఉండాలి సీఐ ఎన్.వి.రమణ



లింగాల :పులివెందుల రూరల్ సిఐ ఎన్ వి రమణ మాట్లాడుతూ లింగాల మండలం, సింహాద్రిపురం, పులివెందుల, మండలాలలో ఈ మూడు మండలాలలో ఈ మధ్యకాలంలో పులి కనిపిస్తుందని ప్రజలు చెబుతున్నారు. పులి ఉండడం వాస్తవమని ఈ మధ్యకాలంలో రామాపురం గ్రామంలో మగ పులి చనిపోవడంతో ఇంకా ఒక పులి పెద్ద పులి రెండు పిల్లలు ఉన్నాయని నిర్ధారణ జరిగింది. రైతులు పొలాలలోకి వెళ్లే సమయంలో ఎవరైనా తోడుగా వెళ్లండి లేదంటే సౌండ్ కలిగేలా డబ్బా తీసుకొని డబ్బా మీద కొడుతూ సౌండ్ వచ్చేలా వెళ్లాలని, లేదా ఒక కట్ట లాంటిది తీసుకొని వెళ్లాలని, పులి ఆనవాలు ఏవైనా అడుగు జాడలు గాని ఇలాంటివి ఏవైనా కనిపిస్తే వెంటనే సంబంధించి పోలీసు వారికి గాని ఫారెస్ట్ అధికారులకు గానీ తెలపాలని వారు వివరించారు ఈ కార్యక్రమంలో లింగాల ఎస్సై మధుసూదన్ రావు పాల్గొన్నారు.

# శివపార్వతుల కళ్యాణానికి ప్రతి ఇంటికి ఆహ్వానం



చక్రాయపేట : చక్రాయపేట లో వెలసిన శ్రీ వెంకటేశ్వర రాచరాయ స్వామి ఆలయాల ప్రాంగణంలో మహాశివరాత్రి నాడు ఒకే వేదికపై జరిగే శివపార్వతుల మరియు లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణానికి ఇంటింటికి వెళ్లి ఆహ్వానం పలికే కార్యక్రమాన్ని సోమవారం నుంచి ప్రారంభిస్తున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ మోపూరి రామాంజనేయరెడ్డి తెలిపారు మండలంలోని ప్రతి గ్రామంలోనూ శివపార్వతులు లక్ష్మీ వెంకటేశ్వర ఉత్సవ విగ్రహాలతో కూడిన పంచే కళ్యాణి రథం వెంట వెళ్లి ప్రతి గడపకు ఆహ్వాన పత్రికలను అందజేస్తామని రథయాత్ర వెంబడి భజనలు కోలాటం వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తి భావం పెంపొందించేలా కార్యక్రమం జరుగుతుందని చెప్పారు ఈ కళ్యాణం వేడుకకు మండలంలోని ప్రతి హిందూ బంధువు హాజరై శివపార్వతులు లక్ష్మీ వెంకటేశ్వర్ల కృపకు పాత్రులు కావాలని కోరనున్నట్లు చెప్పారు అనంతరం శ్రీ వెంకటేశ్వర రాజరాయ స్వామి ఆలయాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం బండలాగుడు పోటీలు వంటి కార్యక్రమాలు కూడా ఉంటాయని ఆయన తెలిపారు కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్లు చక్రపాణి రెడ్డి ఓబులరెడ్డి హరినాథరెడ్డి కమిటీ సభ్యులు రంగారెడ్డి శ్రీరామమూర్తి చిన్న దస్తగిరి రెడ్డి పెంచలయ్య ఈశ్వరయ్య నరసింహులు రమణారెడ్డి తో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# విధ్యాప్రమాణాలు అభివృద్ధికి విధ్యావేత్తలు కృషిచేయాలి



రణస్థలం : క్లస్టర్ కాంప్లెక్సు సమావేశంలో డైట్ ఎఫ్ఎసి (ప్రిన్సిపాల్)సూచనలులి ప్రభుత్వ పాఠశాలలో విధ్యాప్రమాణాలు అభివృద్ధికి ఉపాధ్యాయులు, విధ్యావేత్తలు కృషిచేయాలని డైట్ ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ గౌరీశంకర్ కోరారు. రణస్థలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంలో పర్యేలుకులుగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లితండ్రులకు నమ్మకం కలిగించే విధంగా మనము విధినిర్వాణలో ఆలోచన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేడు విధ్యాప్రమాణాలు అభివృద్ధికి మన ప్రభుత్వ పెద్దలు అధికారులు విద్యావేత్తలు ఆలోచనలు చేస్తున్నారని వాటిని మనము స్వాగతించవలసిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం డైట్ లో ఉపాధ్యాయ శిక్షణ పొందుచున్న మా విద్యార్థులకు ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించాలంటే ఆ పాఠశాలలు నిలబడేందుకు మీ అందరి సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రతీ గ్రామములో మన ప్రభుత్వ పాఠశాలలు ఉండే విధంగా కృషి చేయాలన్నారు. మన పాఠశాలలో విద్యఅభ్యసించే విద్యార్థుల హాజరు నిలకడగా ఉండేందుకు కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా మనం విధులు నిరవహించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు క్లస్టర్ కాంప్లెక్స్ ఛైర్మెన్ బి. రమణయ్య మాట్లాడుతూ అన్నీ సబ్జెక్టు లకు సంబంధించి ఒకే చోట కాంప్లెక్స్ లెవల్ లో సమావేశం ఏర్పాటుచేసి విధ్యాప్రమాణాలు అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి ప్రభుత్వం చేపడుతున్న విధానాల పట్ల విద్యావంతులమైన మనమంతా సానుకూలంగా ఆలోచన చేస్తే భావితరాలకు బంగారు బవిష్యత్ అందించినవారౌతామన్నారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఎం టి శ్రీనివాస్ మరియు 13 పాఠశాలలనుండి ఉపాధ్యాయులు హజైనారు.



# సాంస్కృతిక పోటీల్లో త్రిబుల్ ఐటీ విద్యార్థుల ప్రతిభ



వేంపల్లె : సాంస్కృతిక పోటీల్లో ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ త్రిబుల్ ఐటీ విద్యార్థులు అత్యంత ప్రతిభను సాధించినట్లు డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. గుంటూరు జిల్లా వడ్లమూడి గ్రామం విజ్ఞాన్ యూనివర్సిటీలో నిర్వహించిన విజ్ఞాన్ మహోత్సవ్ 2025 కార్యక్రమంలో భాగంగా సాహిత్య, కళా పోటీలలో త్రిబుల్ ఐటీ విద్యార్థిని విద్యార్థులు జీవన్, శ్రీమన్నార్, కైసిప్, అఖిల్ అహ్మద్, రూప శ్రీ, సంతోషిని ప్రణతి, లిఖితాంజలి, విజయ భాస్కర్, అఖిల, సిద్ధార్థ, కులశేఖర్, కార్తీక్, యజ్ఞ లు తమ ప్రతిభను చూసి రాణించారు. క్విజ్ పోటీల్లో రెండవ స్థానం, మాస్టర్ పోరేటర్ లో మూడో స్థానం, శాస్త్రీయ సంగీత పోటీల్లో మూడో స్థానం, టైక్వాండలో రెండవ స్థానం సాధించినట్లు తెలిపారు. వివిధ పోటీల్లో ప్రతిభ సాధించడం పట్ల డైరెక్టర్ తో పాటు ఆంగ్ల అధ్యాపకులు మణికిరణ్, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు.

## ఈనెల 17వ తేదీన రాయదుర్గంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం

డివిజన్ కు సంబంధించి రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్ లో ఉన్న శ్రీ సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహణ

వెన్యూ మార్పును గమనించాలి

రాయదుర్గం నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, : ఈనెల 17వ తేదీన రాయదుర్గంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గానికి సంబంధించి రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్ లో ఉన్న శ్రీ సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో ఈనెల 17వ తేదీన సోమవారం ఉదయం 9 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. రాయదుర్గం నియోజకవర్గ ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంతకుముందు రాయదుర్గం ఏపిడి, డ్వామా కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రకటించగా, ప్రజల సౌకర్యార్థం పిజిఆర్ఎస్ కార్యక్రమం రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్ లో ఉన్న శ్రీ సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వెన్యూ మార్పును ప్రజలు గమనించాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఇక్కడ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించడం లేదు.

# మా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి...

-దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలతో మంత్రి సవిత.

ఢిల్లీ, : ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ భారత్ టెక్స్-2025 కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదివారం పలువురు దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలను కలిశారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో పాటు పెట్టుబడుల కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ టెక్స్-2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత మండపంలో ప్రధాన నరేంద్ర మోడి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత పలువురు పారిశ్రామిక వేత్తలను కలిశారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ పాలసీని తీసుకొచ్చినట్లు






వివరించారు. పెట్టుబడులు పెట్టడానికి ఏపీ అనువైన ప్రాంతమని, పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు, రాయితీలు ఇవ్వడంతో పాటు భూ కేటాయింపులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు చంద్రబాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలకు మంత్రి ఆహ్వానించారు. ఏపీలో టెక్స్ టైల్స్ రంగానికి అవసరమైన నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రపంచంలోనే మేలైన పట్టు, చేనేత వస్త్రాలు తమ రాష్ట్రంలో ఉత్పత్తవుతున్నాయన్నారు. చేనేత వస్త్రాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పనలో భాగంగా రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో చేనేత ఎగ్జిబిషన్లు, ఎక్స్ పో లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగిస్తూ...వారికి 365 రోజుల పని కల్పించే లక్ష్యంతో టెక్స్ టైల్స్ పార్కులు, వీవర్ శాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం మేర రాయితీ అందిస్తున్నామన్నారు. ప్రజల్లో చేనేత వస్త్రాల వినియోగంపై పెరుగుతున్న మక్కువను దృష్టిలో పెట్టుకుని ఈ కామర్స్ ద్వారా విక్రయాలు ప్రారంభించామన్నారు. అమెజాన్, మింత్రా, ఫ్లికార్ట్, జియో మార్ట్ వంటి ఏడు ఆన్ లైన్ ప్లాట్ ఫారమ్ ల్లో 20 ఆప్కో షో రూమ్ ల ద్వారా చేనేత వస్త్రాలను నేరుగా కస్టమర్ల ఇళ్లకే డోర్ డెలివరీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చేనేత సహకార సంఘాలు చెల్లిస్తున్న జీఎస్టీ రీయింబర్స్ మెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల, మర మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వనున్నామన్నారు. నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో ఆధునిక పరికరాలు, యంత్రాలు అందజేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత వెంట రాష్ట్ర చేనేత,జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పావనమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు ఢిల్లీ పర్యటనకు వచ్చిన మంత్రి సవితకు ఏపీ భవన్ లో ఘన స్వాగతం లభించింది.

## 12 మంది జూదారులపై కేసు నమోదు ఎస్సై రంగారావు

వేంపల్లి :మండల పరిది లోని నాగురు సమీపం లో జూదం ఆడుతున్న 12 మంది పై కేసు నమోదు చేసినట్లు వేంపల్లి ఎస్సై రంగారావు తెలిపారు.పక్క సమాచారం తో జూద స్థావరాల పై తమ సిబ్బంది తో కలసి దాడులు నిర్వహించామని ఎస్సై రంగారావు అన్నారు.చట్ట వ్యతిరేక కార్యలాపాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు.క్రికెట్ బెట్టింగ్ లు, పేకాట నిర్వాహకులపై ప్రత్యేక నిఘా ఉంచమని ఆయన అన్నారు

## గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు, (ఆర్ ఈ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాజావత్ నారాయణ నాయక్ కు యోగి వేమన యూనివర్సిటీ (వై వి యు) నుంచి మ్యాథమెటిక్స్ లో డాక్టరేట్ ప్రధానం

అనంతపురం : యోగి వేమన విశ్వవిద్యాలయం అనువర్తిత గణిత శాస్త్రం పరిశోధకుడు రాజావత్ నారాయణ నాయక్ కు అనువర్తిత గణిత శాస్త్రం (అప్లైడ్ మ్యాథమెటిక్స్ ) విభాగంలో విశ్వవిద్యాలయం డాక్టరేట్ను ప్రధానం చేసింది. డాక్టర్ ఎస్ సునీత గారి పర్యవేక్షణలో అప్లైడ్ మ్యాథమెటిక్స్ లో "" సిగ్నిఫికెన్స్ ఆఫ్ థర్మల్ రేడియేషన్ ఆన్ డిఫరెంట్ హైబ్రిడ్ నానో ఫ్లూయిడ్ ఫ్లోస్ ఓవర్ ఏ స్ట్రెచ్చింగ్ సీట్ అండర్ వేరియస్ బౌండ్రి కండిషన్స్"" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆయనకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ప్రొఫెసర్ కె ఎస్ వి కృష్ణారావు ప్రకటించారు. రాజావత్ నారాయణ నాయక్ రాసిన పరిశోధన వ్యాసాలు పలు అంతర్జాతీయ జనరల్స్ లో ప్రచురితమయ్యా రాజావత్ నారాయణ నాయక్ అనంతపురం జిల్లా, ఆత్మకూరు మండలం, తోపుదుర్తి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్నారు. రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) మరియు ఆర్ ఇ ఎఫ్ వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు నేతృత్వంలో, ఈయన రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఈ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. ఈయనది శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం సుద్దకుంట పల్లి తాండ గ్రామము. ఇతను డిగ్రీ చదువుతున్న రోజులలో నుంచి ఉద్యమాలలో పాల్గొన్నారు. ఈయన



(ఆర్ ఇ ఎఫ్) లో జిల్లా కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షుడుగా ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా,మూడుసార్లు జిల్లా అధ్యక్షునిగా పనిచేసి,రాష్ట్ర అధ్యక్షుడిగా ఎదిగారు. మరొకవైపు గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తూ, ఈ క్రమంలోనే ఉన్నత చదువుల మీద దృష్టి పెట్టి ప్రస్తుతం పీహెచ్ డి పూర్తి చేసుకుని యోగివేమన యూనివర్సిటీ నుంచి మ్యాథమెటిక్స్ లో డాక్టరేట్ పొందారు.ఈయన బాల్యం నుంచే గణిత శాస్త్రంలో అత్యున్నత ప్రతిభను కనబరిచారు.డాక్టరేట్ పొందిన ఈయనను వై వి యు వి సి ఆచార్య కె కృష్ణారెడ్డి గారు, కులసచివులు ఆచార్య పి పద్మ , ప్రధానాచార్యులు ఎస్ రఘునాథ్ రెడ్డి గారు, డీన్ సైన్సెస్ ప్రొఫెసర్ ఎ జి దాము , అప్లైడ్ మ్యాథమెటిక్స్ ఆచార్యులు, ఎక్సర్నల్ ఎగ్జామినర్ ప్రొఫెసర్ పివి సుందరానంద గారు, వివిధ శాఖలకు చెందిన ప్రొఫెసర్లు, సంచాలకులు, ఆర్ పి ఎస్ మరియు ఆర్ ఇ ఎఫ్ నాయకులు, ప్రజాం కుల సంఘాల నాయకులు, ఉద్యోగ మరియు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మీడియా మిత్రులు,పరిశోధన విద్యార్థులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, విద్యార్థి సంఘాల నాయకులు, బంధువులు, విద్యార్థులు అభినందించారు.

## వచ్చిన 47రోజుల్లోనే.. 23వేల ఓట్ల మెజార్టీతో నిన్ను ఓడించా.

-మాజీ ఎమ్మెల్యే అనంత, మేయర్ వసీంలకు ఎమ్మెల్యే దగ్గుపాటి కౌంటర్.

-అనంతపురంలో వైసీపీకి మరో బిగ్ షాక్.

అనంతపురం : 22వ డివిజన్ కు చెందిన కట్టుబడి బాబాజీ, ఇసాక్ అలి లు 500మందితో వైసిపిని







టిడిపి పార్టీలో జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో చేరారు.వైసీపీని నమ్ముకుని ఎంతో మంది కార్యకర్తలు నష్టపోయారు..ఎమ్మెల్యే దగ్గుపాటి.మంత్రి నారా లోకేష్ కార్యకర్తలకు ఇస్తున్న ప్రాధాన్యత చూసి ఆకర్షితులవుతున్నారు.అందుకే తెలుగుదేశం పార్టీలోకి వైసీపీ నేతలు వస్తున్నారు.గత ఐదేళ్లలో మైనార్టీలకు వైసీపీ ఏం చేసింది..ఎమ్మెల్యే దగ్గుపాటి నగరంలో 120మసీదులుంటే.. ఒక్క రూపాయి అయినా ఇచ్చారా వచ్చే రంజాన్ మాసంలోపు మసీదులకు నిధులు వచ్చేలా చూస్తాం టీడీపీ ప్రభుత్వంలో మైనార్టీలకు ఇచ్చే పథకాలన్నీ వైసీపీ ఎత్తివేసింది.ఇప్పుడు మళ్లీ వాటిని అమలు చేస్తాం.. కొత్తగా రుణాలు కూడా ఇస్తున్నాం మేయర్ వసీం తన అంకుల్ మాటలు విని ఏవేవో మాట్లాడుతున్నారు.మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే లాంటి కార్యక్రమాలు ఎప్పుడైనా చేశారా.ఎమ్మెల్యే, మేయర్, కార్పొరేటర్లు ఎప్పుడైనా జనం వద్దకు వెళ్లారా.ఇప్పుడు మీరు జనం వద్దకు వెళ్తే వారే సమాధానం చెబుతారు..ఎమ్మెల్యే దగ్గుపాటి వైసిపిలో చాలా నష్టపోయాను.. నమ్మించి మోసం చేశారు.. కట్టుబడి బాబాజీ.సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చేస్తున్న అభివృద్ధి చూసే పార్టీలోకి వచ్చా.

# కొంపముంచిన సూది మందు....

అరాకోర జ్ఞానంతో డాక్టర్లుగా చలామణి....

ప్రాణాలతో చెలగాటమాడుతున్న పర్యవేక్షణ శూన్యం....







అనంతపురం : గుడి వినే ప్రార్ధనల కన్నా ఆసుపత్రులు వినే ప్రార్థనలు ఎక్కువ,దేవుడి తర్వాత ప్రతి ఒక్కరూ చేతులెత్తి మొక్కేది ఒక్క డాక్టర్లకు మాత్రమే,ఇలాంటి సెంటిమెంట్లని ఆదాయ వనరులుగా మార్చుకొనే దురాలోచన చేశారు ఏమో తెలియదు కానీ, జ్వరానికి తలనొప్పికి ఏ టాబ్లెట్ వేసుకోవాలి తెలిసిన వాళ్లు కూడా డాక్టర్లుగా చలామణి అవుతూ, తమ జేబులు నింపుకుంటూ ప్రజల ప్రాణాలను మాత్రం గాలిలో దీపంలా వదిలేస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహము లేదని పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అనుమతులు లేని క్లినిక్లను చూస్తేనే అర్థమవుతుంది. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయవలసిన కొందరు ఆర్.ఎం.పీ డాక్టర్లు సూది మందు వేయడం దగ్గర నుంచి చిన్నపాటి శస్త్రచికిత్సలు కూడా చేయడానికి సాహసిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్లు అనేక ఆరోపణలు ఉన్నాయి. అదే తరహాలోనే పామిడి మండలం కేంద్రంలోని ఓ ప్రైవేటు క్లినిక్ గా పిలవబడే చోట ప్రథమచికిత్స కోసం అదే మండలానికి చెందిన ఓ వ్యక్తి వెళ్లగా ఏదో తెలియని సూది మందు ఇవ్వడంతో అది వికటించి ఆ రాత్రి తర్వాత నుంచి ఉదర భాగంలో మంటలు మొదలయ్యి, ఉదయం లోపు పొట్ట చుట్టూ బొబ్బలతో, రక్తస్రావంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు బాధితుడు తెలియజేయడం జరిగింది. విషయం తెలుసుకున్న బాధితుని కుటుంబ సభ్యులు ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియక లబోదిపోమంటున్నారు. అంతేకాకుండా గతంలో కూడా పామిడి మండలంలో ఇదే తరహా ఘటనలు చోటుచేసుకుని ఎద్దులపల్లి రోడ్డులో గల ఓ క్లినిక్ నందు క్లినిక్ నిర్వకంతో రోగులు ఇబ్బంది పడిన విషయం కూడా తెలిసినదే. జరుగుతున్న వాటిలో అతి తక్కువ శాతం మాత్రమే బయటకు వస్తూ ఇలాంటి చాలా సమస్యలను వారి మాయాజాలంతో కప్పిపుచ్చే ప్రయత్నాలు కోకోల్లలుగా ఉన్నాయని ప్రజలు ఆరోపణలు కూడా గట్టిగా వినిపిస్తున్నాయి. మరికొందరు అయితే కేవలం మెడికల్ స్టోర్లో మందులు ఇవ్వడం మాత్రమే తెలిసిన వారు కూడా భుజాన బ్యాగ్ వేసుకొని ద్విచక్రవాహనంలో పల్లెపల్లెలు తిరుగుతూ డాక్టర్లుగా చలామణి అవుతూ, సూది మందు దగ్గర నుంచి సెలైన్ బాటిల్ కూడా పెడుతూ ధనార్జన ధ్యేయంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇలాంటి ఘటనలు గార్లదిన్నె,పామిడి,సింగనమల మండలాలలోని మారుమూల పల్లెటూర్లలో విరివిగా దర్శనమిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం కంటచూసిన పాపాన కూడా పోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకవేళ అధికారుల తనిఖీలు ఉన్న రోజు ఇలాంటి వారు ముందుగానే సమాచారం తెలుసుకొని అధికారులు వచ్చే సమయానికి తమ షాపుల షట్టర్లను క్లోజ్ చేస్తారు. అలాంటి సందర్భాలలో అధికారులు తనిఖీలు తూతూమంత్రంగా చేస్తారో లేకపోతే ముడుపులు దండుకుంటూ వారు కూడా ప్రజల ప్రాణాలను గాలికి వదిలేస్తున్నారు తెలియని అయోమయ పరిస్థితిలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అనేక వాదనలు వినిపిస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు తగిన విధంగా పటిష్టమైన చర్యలు తీసుకొని ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయకపోతే ప్రజలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వస్తాయని తక్షణమే ఇలాంటి వాటిని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థుల చదువుల కోసం పల్లెల్లో పర్యటిస్తున్న ప్రిన్సిపాల్...



కనేకల్ : కనేకల్ ,మార్చి ఒకటో తేదీ నుండి జరగబోయే ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో మెరుగైన ఫలితాల సాధన దిశగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయుల బృందం కణేకల్ మండలంలోని గ్రామాల్లో ప్రయత్నిస్తున్న దిశగా అందులో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు నిన్నటి దినం అనగా శనివారం రాత్రి మరియు ఆదివారం

కలేకుర్తి మాల్యం

గ్రామాలలో రాత్రిపూట విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు అనే విషయంపై తనిఖీ చేసి పరిశీలించడమైనది. మరియు విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు అనే అంశంపై విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా మాట్లాడడం జరిగింది. పరీక్షలకు సమయం తక్కువగా ఉన్నందువల్ల మీ పిల్లల్ని రాత్రిపూటను మరియు తెల్లవారుజామున కూడా పిల్లలు లేపి చదివించాలని తల్లిదండ్రులకు సూచించడం అయినది. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయంలో తమ





అభిప్రాలను సానుకూలంగా వ్యక్తం చేస్తూ స్పందించారు. అదేవిధంగా ఇంటర్ పాస్ అయిన తర్వాత కూడా మీ అమ్మాయిలను మరియు మీ అబ్బాయిలను ఉన్నతమైన చదువులు కూడా చదివించాలని తెలియజేయడమైనది.చదువులను ఎవరు కూడా మధ్యలో మానేయకూడదు అనే విషయాన్ని విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయడమైనది అని ప్రిన్సిపాల్ ఆంజనేయులు మరియు కళాశాల బృందం అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భూ కబ్జాలకు పాల్పడితే పి.డి.యాక్టు ప్రయోగిస్తాం... దౌర్జన్యాలు, కబ్జాలకు పాల్పడితే ఎవర్నీ వదలం.

-జిల్లా ఎస్పీ, పి.జగదీష్ ఆదేశాల మేరకు 08 మంది పై

కేసు నమోదు చేసిన అనంతపురం త్రీటౌన్ పోలీసులు

-అనంతపురం అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు

అనంతపురం : భూ కబ్జాలకు పాల్పడితే పి.డి.యాక్టు ప్రయోగిస్తాం... దౌర్జన్యాలు, కబ్జాలకు పాల్పడితే ఎవర్నీ వదలబోమని అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. భూకబ్జాలకు పాల్పడిన ఐదుగురిపై నిన్న కేసు నమోదు చేసిన అనంతపురం త్రీటౌన్ పోలీసులు ఈరోజు 08 మందిపై కేసు నమోదు చేశారు. అనంతపురం లెక్చరర్స్ కాలనీలోని ఓ ప్రయివేట్ ల్యాండ్ ప్రహరీగోడ ధ్వంసం చేసి దౌర్జన్యంగా తాత్కాలిక గుడిసెలు వేసి కబ్జాకు పాల్పడిన 08 మందిపై అనంతపురం త్రీటౌన్ పోలీసు స్టేషన్లో ఈరోజు కేసు నమోదయ్యింది. వీరితో పాటు సదరు భూకబ్జాకు పాల్పడిన మరి కొందరిపై నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ పేర్కొన్నారు. తాడిపత్రి పట్ణం సంజీవ నగర్ కి చెందిన చదల్లా సత్యనారాయణ రెడ్డి, సుబ్బ రెడ్డి, పోలు చంద్ర రెడ్డి మరియు వేంపల్లి రామముని రెడ్డి నలుగురు కలిసి లెక్చరర్స్ కాలనీలోని సర్వే నెంబర్ 95/2 లోని 66 సెంట్ల భూమిని 2010 సంవత్సరంలో కంద్యాల జయలక్ష్మీ నుండి కొనుగోలు చేశారు. ఆసందర్భంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. తర్వాత భూమికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి తమ స్వాధీనంలో ఉంచుకున్నారు. అయితే, 02.02.2025న కొంత మంది వ్యక్తులు సదరు భూమిలోకి అక్రమంగా ప్రవేశించి, ప్రహరీ గోడను ధ్వంసం చేసి, తాత్కాలిక గుడిసెలు నిర్మించారు. ఈ విషయం తెలిసిన బాధితులు తమ భూమి వద్దకు వెళ్లగా, కొందరు వ్యక్తులు వారిని తిట్టి బెదిరించారు. చదల్లా సత్యనారాయణ రెడ్డి ఫిర్యాదు మేరకు, అనంతపురం మూడవ పట్టణ పోలీసు స్టేషన్లో భూ కబ్జా (ల్యాండ్ గ్రాబ్బింగ్ ) సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. అక్రమంగా, దౌర్జన్యంగా భూకబ్జాలకు పాల్పడితే చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు. అవసరమైతే పి.డి యాక్టు ప్రయోగిస్తామన్నారు.

## పోస్టల్ డిపార్ట్మెంట్ ఘన విజయం.

-పోస్టల్ బౌలర్లు జైపాల్ (3) నాగభూషణం (3) అద్భుతమైన బౌలింగ్.

-మోహన్ (56) అర్ధసెంచరీ వృధా.



అనంతపురం : ఆంధ్రప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగస్తులు క్రికెట్ టోర్నమెంట్ ఆర్డిటి క్రీడా మైదానంలో ఆదివారం ఉదయం పోస్టల్, జ్యూడిషియల్ డిపార్ట్మెంట్ జట్లు తలపడ్డాయి పోస్టల్ డిపార్ట్మెంట్ బౌలర్లు జైపాల్, నాగభూషణం అద్భుతమైన బౌలింగ్ తో జ్యూడిషియల్ జట్టు 126 పరుగులకే కట్టడి చేశారు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న జ్యూడిషియల్ డిపార్ట్మెంట్ 19.4 ఓవర్లలో 126 పరుగులకు ఆలౌట్ అయింది జ్యూడిషియల్ డిపార్ట్మెంట్ బ్యాటర్లు మోహన్ (56), గంగాధర్ (28) మినహా జట్టులో ఎవరు రాణించలేదు మోహన్ 37 బంతుల్లో 3 సిక్సర్లు, 5 బౌండరీలతో 56 పరుగులు, గంగాధర్ 30 బంతుల్లో 4 బౌండరీలతో 28 పరుగులు తీశారు పోస్టల్ డిపార్ట్మెంట్ బౌలర్లు నాగభూషణం 3, జయపాల్ 3, మహేష్ 2, ప్రవీణ్ ఒక్క వికెట్ తీసుకున్నారు పోస్టల్ డిపార్ట్మెంట్ 127 పరుగుల విజయలక్ష్యాని 17.2 ఓవర్లలో పూర్తి చేసి విజయం సాధించింది. చంద్రబాబు (24) నాగభూషణం (12) శివశంకర్ (11) పరుగులు తీశారు జ్యూడీషియల్ డిపార్ట్మెంట్ బౌలర్లు కాజా 2, ప్రసాద్, పీరా, మోహన్, ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు.

## పుట్టపర్తి పోలీస్ సూపర్ విక్టరీ.

-ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచిన వీరు నాయక్



అనంతపురం : ఆంధ్రప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగస్తులు క్రికెట్ టోర్నమెంట్ ఆర్డిటి క్రీడా మైదానంలో ఆదివారం మధ్యాహ్నం పుట్టపర్తి పోలీస్, జేఎస్టీయూ జట్లు తలపడ్డాయి టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పుట్టపర్తి పోలీస్ 20 ఓవర్లలో 168/3 పరుగులకు చేశారు చంద్రశేఖర్ 30 బంతుల్లో 6 ఫోర్లతో 44 పరుగులు, వీరు నాయక్ 16 బంతుల్లో 1 సిక్స్ 3 ఫోర్లతో 30 పరుగులు, సురేష్ 17 బంతుల్లో 2 ఫోర్లతో 23 పరుగులు తీశారు. జెఎన్టీయూ బౌలర్లు మదన్ 2, భారత్ 1 వికెట్ తీసుకున్నారు. జేఎన్టీయూ 169 పరుగుల లక్ష్యాన్ని చేధించలేకపోయింది 19 ఓవర్లలో 138 పరుగులకు ఆలౌట్ అయింది దీంతో 30 పరుగులతో పుట్టపర్తి పోలీస్ జట్టు తొలి విక్టరీను నమోదు చేసుకుంది జేఎన్టీయూ బ్యాటర్లు సిద్దు (48) గోపాల్ (30) మదన్ (22) పరుగులు చేశారు. పుట్టపర్తి పోలీస్ బౌలర్లు శ్రీనివాస్ 3, వీరు నాయక్ 2 గౌస్ యాసిన్ ఒక్కో వికెట్ తీసుకున్నారు.

## కోదండ రామస్వామి దేవస్థానంలో వందేళ్ల పండుగ



ఆత్మకూరు, : మండల పరిధిలోని సనప గ్రామంలో శ్రీ శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో వందేళ్ల పండుగ కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తున్నారు. 1925 వ సంవత్సరంలో పెద్ద కరణం నారాయణరావుచే స్థాపించబడి 100 సంవత్సరాలు పూర్తి అయినది. ఈ సందర్భంగా గ్రామంలో శతజయంతి ఉత్సవాలను నారాయణ రావు వంశస్థులు, గ్రామ ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం సోమవారం విశేష పూజలు హోమాలు , పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం సాయంత్రం నుండి మంగళవారం సాయంత్రం వరకు 24గంటలు అఖండ భజన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భక్తాదులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు అని నిర్వాహకులు కోరుచున్నాము.

## అవార్డు గ్రహీతలను సన్మానించిన రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు గంగాధర్

నల్లమాడ, : సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ నల్లమాడ మండలం పాత బాలాజీ స్కూల్లో డాక్టర్ గ్రహిత 9 జాతీయ అవార్డులు పొందినటువంటి సీనియర్ పాత్రికేయులు టీడి జయరాం రెడ్డి ని, ఇటీవలనే రాయచోటి పి ఆర్ సి గ్రాండ్ ఫంక్షన్ హాల్లో సోమరాజుల ఫౌండేషన్ వారిచే మదర్ తెరిసా అవార్డు గ్రహీత డాక్టర్ బుట్టి నాగభూషణనాయుడు కి అవార్డు వచ్చిన శుభ సందర్భాన రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఆర్ సి పి మండల కార్యదర్శి మగ్గం చంద్రప్ప నాయుడు, ఆధ్వర్యంలో సన్మానించిరి, అలాగే సిపిఎం తిప్పన్న, డాక్టర్ అగిశం రంగనాథ్ , డి శ్రీనివాసులు, నల్లమాడ ఉపసర్పంచ్ గోవింద్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, జరిపిటి కృష్ణమూర్తి,అవార్డు గ్రహీతలను పూలమాలలతో శాలవాలతో ఘనంగా సన్మానించిరి

## పరిసరాలు పరిశుభ్రతగా ఉంచడం....మన బాధ్యత

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది మీ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవరెడ్డి పిలుపునిచ్చారు.**



(పార్వతీపురం : దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ప్రారంభించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈరోజు పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవరెడ్డి, ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయం ప్రాంగణం చుట్టుపక్కల ఉన్న పరిసరాలను స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రం చేశారు. అదేవిధంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న డిసిఆర్బి, ఎస్బి, కమ్యూనికేషన్, మహిళా సెల్,డిపిఓ,ఆర్మ్డ్ రిజర్వు ఆఫీసులను ఎస్పీ సూచనల మేరకు ఆఫీసు అధికారులు సిబ్బంది తమ కార్యాలయాలని శుభ్రం చేయడంతో పాటుగా చుట్టుపక్కల పరిసరాలలో వుండే చెత్తా చెదారం, పిచ్చిమొక్కలను,పచ్చికను తొలగించి పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుందని అందువలన మనసు ప్రశాంతతతో కూడి ఆరోగ్యకర వాతావరణంలో,క్రమశిక్షణగా విధులు నిర్వర్తించొచ్చు అన్నారు.. ఎస్పీ గారి పిలుపు మేరకు ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల, ఎస్డిపిఓ, సర్కిల్ కార్యాలయాల అధికారులు మరియు సిబ్బంది పాల్గొని వారి స్టేషన్లు/కార్యాలయాలు శుభ్రం చేయడంతో పాటుగా చుట్టుపక్కల పరిసరాలలో వుండే చెత్తా చెదారం, పిచ్చిమొక్కలను,పచ్చికను తొలగించి పరిశుభ్రం చేశారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటుగా డిసిఆర్బి సిఐ సుధాకర్, ఎస్బి ఎక్స్ సిఐ రమేష్, ఏఆర్ ఆర్ ఐ రాంబాబు, కార్యాలయంలో పనిచేసే ఎస్సైలు ఆర్ఎస్ఐలు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు





## స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర



గరుగుబిల్లి, : పరిసరాల పరిశుభ్రతో వ్యాదులు వ్యాప్తి అరికట్టవచ్చని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రావివలస పిహెచ్సీ శనివారం సందర్శించారు. ఆసుపత్రి పరిసరాలు,ప్రాంగణాన్ని తనిఖీ చేసి పరిశుభ్రతా తీరు గమనించారు. వైద్యులు,సిబ్బంది తో కలిసి ఆసుపత్రి ప్రాంగణంలో చెత్తను ఊడ్చారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించి,పరిశుభ్రత ఆవశ్యకతపై నినాదాలు చేశారు. ఆసుపత్రి లో బయోమెడికల్ వ్యర్థాలు,టాయిలెట్ల నిర్వహణ శుభ్రత తీరు పరిశీలించారు. కలర్ కోడ్ బిన్స్ ను సక్రమంగా ఉపయోగించాలన్నారు. వైద్య సేవలు అందిస్తున్న తీరు,రికార్డులు,ల్యాబ్,లేబర్ రూం తనిఖీ చేసారు. డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ప్రతీ నెలా మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత,ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. అపరిశుభ్రమైన పరిసరాలు అనేక వ్యాదులను కారణమవుతాయని పేర్కొన్నారు. పిహెచ్సీ లు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు,ఆసుపత్రులు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర జిల్లా ఆరోగ్య శాఖ నోడల్ అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 37ప్రాథమిక, 5పట్టణ ఆరోగ్య కేంద్రాలు మరియు గ్రామీణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించారన్నారు. కార్యక్రమ వివరాలన్నీ ప్రతీ పిహెచ్సీకి నిర్దేశించిన యూజర్ ఐడి ద్వారా వెంటనే యాప్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు, డాక్టర్ ఎం. వినోద్, వైద్యాధికారి డాక్టర్ కె. కార్తీక్, కార్యాలయ డెమో లు యోగీశ్వరరెడ్డి,సన్యాసిరావు, సూపర్వైజర్స్ ప్రకాష్,సన్యాసమ్మ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## లింగం రవిబాబు ఇక లేరు

నేడు స్వర్గధామంలో అంత్య క్రియలు..



విజయనగరం : హుజూర్ హజరత్ సూఫీ సద్గురువు మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా వారి ప్రియ శిష్యులు, అంతరంగీకులైన ప్రముఖ న్యాయవాది, మానవతావాది, ఎల్బిఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక ట్రస్టీ లింగం రవీంద్రబాబు(రవి బాబు) శుక్రవారం అర్ధరాత్రి కన్ను మూసారు. గత పదిహేను రోజులుగా తీవ్ర అస్వస్థతతో విశాఖలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రవిబాబు శుక్రవారం రాత్రి సుమారు 11.45 ప్రాంతంలో తుది శ్వాస విడిచారు. ఆయన భౌతిక కాయాన్ని విజయనగరం పాత బస్టాండ్ సమీపంలోని వారి స్వగృహానికి తీసుకు వచ్చారు. బంధువులు, శ్రేయోభిలాషులు, మిత్రుల సందర్శనార్థం ఉంచి ఆదివారం ఉదయం 12 గంటల లోపు రోటరీ స్వర్గధామంలో అంత్యక్రియలు నిర్వహిస్తారు. రవిబాబుకు భార్య పద్మ, ఇద్దరు కుమారులు(పెద్ద కుమారుడు 2020 లో కాలం చేసారు)చిన్న కుమారుడు కిరణ్, అక్క అన్నపూర్ణ, తమ్ముడు శరత్ బాబు ఉన్నారు. చీమలపాడు అతావుల్లా

### షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబాకి

రవిబాబు అత్యంత ప్రియ శిష్యుడు. ఆయనతో కలిసి దాదాపు నాలుగు దశాబ్దాల పాటు ప్రయాణం చేసి, బాబా చేసే అన్న సమారాధనలో సేవలందించారు. తండ్రి భోగేశ్వర రావు పేరిట ట్రస్ట్ ను ఏర్పాటు చేసి రవిబాబు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తనతో చిన్న నాటి నుంచి చివరి మజిలీ వరకు ప్రాణ స్నేహితులుగా ప్రయాణం చేసిన రవిబాబు లేరన్న బాధ తనను తీవ్రంగా కలచి వేస్తోందని సీనియర్ జర్నలిస్టు ఎలిశెట్టి సురేష్ తమ అవేదన వ్యక్తం చేశారు. బాబా శిష్యులుగా తన ఆధ్యాత్మిక జీవన ప్రయాణాన్ని పరిపూర్ణం చేసిన గొప్ప సేవకుడు రవిబాబు అని అతావుల్లా బాబా కుమారులు ఖాజా బాబు, ఖలీల్ బాబు, జాఫర్ బాబులు అన్నారు. ఆయన బాబా సన్నిధికి చేరారన్న విశ్వాసాన్ని వారు వ్యక్తం చేశారు.

### సన్మాన కార్యక్రమానికి మాజీ విలేఖరి చంద్రబాబు అధ్యక్షత వహించారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రషీద్ ఖాన్, శ్రీనివాసులు, నల్లమాడ ఉప సర్పంచ్ గోవిందరెడ్డి,బిజెపి నాయకులు చంద్రమోహన్ రెడ్డి, పిఆర్పి నాయకులు బోరంగుల రమణ, వెంకటయ్య, వివిధ పార్టీ నాయకులు ప్రజలు సంఖ్యలో పాల్గొన్నారు,



## ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ తో సినీ నటుడు రాజేంద్రప్రసాద్ బేటి.

విజయవాడ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,పవన్ కళ్యాణ్ తో ప్రముఖ సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఆదివారం రోజున మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది.

## 47రోజుల్లోనే.. 23వేల

# ఓట్ల మెజార్టీతో నిన్ను ఓడించా

మాజీ ఎమ్మెల్యే అనంత, మేయర్ వసీంలకు ఎమ్మెల్యే దగ్గుపాటి కౌంటర్

అనంతపురంలో వైసీపీకి మరో బిగ్ షాక్

22వ డివిజన్ కు చెందిన కట్టుబడి బాబాజీ 500మందితో పార్టీలో చేరిక

జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో చేరిక



వైసీపీ మైనార్టీలను పూర్తిగా విస్మరించిందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, : నియోజకవర్గంలోకి వచ్చిన 47 రోజుల్లోనే 23 వేల ఓట్ల మెజారిటీతో మిమ్మల్ని ఓడించానని అయినా మీ తీరులో మార్పు రాలేదంటూ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ వసీంకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కౌంటర్ ఇచ్చారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వైసీపీకి మరో బిగ్ షాక్ తగిలింది. 22వ డివిజన్ కు చెందిన మైనార్టీ నాయకుడు కట్టుబడి బాబాజీ 500 మందితో తెలుగుదేశం పార్టీలో చేరారు. నగరంలోని హౌసింగ్ బోర్డ్ లో ఉన్న ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కట్టుబడి బాబాజీ, అడ్వకేట్ ఇసాక్ లుతో పాటు 500 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి, మంత్రి నారా లోకేష్ కార్యకర్తలకు ఇస్తున్న ప్రాధాన్యత చూసి తెలుగుదేశం పార్టీలోకి చాలామంది వస్తున్నారని అన్నారు. కోటి సభ్యత్వాలతో మంత్రి లోకేష్ దేశంలోనే ఒక రికార్డ్ సృష్టించారన్నారు. తనకి మైనార్టీ సోదరులు అంటే ప్రత్యేకమైన అభిమానం అని ఇప్పటికే ఎంతోమంది మైనార్టీలు తన వెంట రావడం సంతోషంగా ఉందన్నారు. కట్టుబడి బాబాజీ గత మున్సిపల్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి వెయ్యికి పైగా ఓట్లు సాధించడం అన్నది సాధారణ విషయం కాదన్నారు. గతంలో వైసీపీకి నమ్మకంగా పనిచేసిన ఆయనకు అన్యాయం జరగడం బాధాకరమన్నారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి సన్నిహితంగా ఉన్న ఇసాక్ కూడా పార్టీలో చేరడం చూస్తే.. వైసీపీలో ఏ ఒక్క కార్యకర్తకు సరైన న్యాయం జరగడం లేదన్నది స్పష్టంగా అర్థమవుతోందన్నారు. నగరంలో 120 మసీదులు ఉన్నాయని వైసీపీ ప్రభుత్వంలో కనీసం ఒక్క మసీదు అభివృద్ధికి కూడా రూపాయి ఇచ్చిన పాపాన పోలేదన్నారు. వచ్చే రంజాన్ మాసంలోపు మసీదులకు సున్నంతో పాటు ఇతర మరమ్మత్తులకు ప్రభుత్వం నుంచి నిధులు వచ్చేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. గత తెలుగుదేశం పార్టీలో రంజాన్ తోఫాతో పాటు, దుల్హన్ పథకం, మైనార్టీలకు బ్యాంకు లోన్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇవన్నీ వైసిపి ప్రభుత్వం లో ఒక్కటి కూడా రాలేదన్నారు. ఇప్పుడు తాజాగా కూటమి ప్రభుత్వం మైనారిటీలకు రుణాలు ఇస్తున్నామని వీటి కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతపురం నగర మేయర్ వసీం తన అంకుల్ మాటలు విని ఏది పడితే అది మాట్లాడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. గతంలో మీలో ఎవరైనా మీ ఇంటికి మీ ఎమ్మెల్యే వంటి కార్యక్రమాలు ఎప్పుడైనా చేశారా అని ప్రశ్నించారు. తాను కాలనీలో పర్యటిస్తున్నప్పుడు మీ వద్దకు ఎవరైనా గతంలో ఇలా వచ్చారా అంటే ప్రజలు ఎవరు రాలేదని చెబుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు మేయర్, కార్పొరేటర్లు గతంలో ఎప్పుడైనా ఇలా జనంలో తిరిగారా అని నిలదీశారు. మీరు ఏం చేయలేదు కాబట్టే ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెటారని.. తనపై నమ్మకంతో 23 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలిపించారని అందుకే వారి కోసం చిత్తశుద్ధిగా పనిచేస్తున్నట్లు వివరించారు. అభివృద్ధికి సహకరించే విధంగా ఏవైనా సూచనలు చేస్తే తీసుకుంటామని అలా కాకుండా ప్రెస్ మీట్ లు పెట్టి అనవసరంగా మాట్లాడితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు.



మరోవైపు పార్టీలో చేరిన కట్టుబడి బాబాజీ మాట్లాడుతూ వైసిపిలో తాను చాలా నష్టపోయానని.. ఆ పార్టీ నాయకులు నమ్మించి మోసం చేశారని అన్నారు. అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేస్తున్న అభివృద్ధి, ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ లు కార్యకర్తల సంక్షేమం కోసం చేస్తున్న అభివృద్ధి చూసి తాను టిడిపిలోకి చేరుతున్నట్లు కట్టుబడి బాబాజీ తెలిపారు. టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు రమేష్, మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ గౌస్ జిరాయతి మొద్దిన్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, కార్పొరేటర్ జనబళం బాబా ఫకృద్దీన్, చంద్రదండు రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాష్ నాయుడు, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జె.ఎమ్. భాష, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, టీడీపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, డిస్కో బాబు, పద్మశాలి



ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, టిడిపి నాయకులు గోపాల్ గౌడ్, జోగీ రాజేంద్ర, శ్రీదర్ రాయల్, చేపల హరి, వేలూరు మారుతి నాయుడు, మధుసూధన్ గౌడ్, సద్దల చెన్నప్ప, వెంకటేశ్వర రెడ్డి, నెట్టెం బాలకృష్ణ, మహిళా నాయకురాలు జైనుబ్బి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## కౌలు కార్డు కలిగిన ప్రతి రైతుకు రుణం ఇవ్వడమే లక్ష్యం

రుణాలపై నాలుగు రోజుల ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహణ

ప్రత్యేక క్యాంపెయిన్ లో 126 మంది రైతులకు రుణాలు మంజూరు

ఈ ఏడాది 1379 మంది కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు

జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడి

విజయనగరం, : జిల్లాలో కౌలు కార్డు కలిగిన ప్రతి కౌలు రైతుకు రుణాలు మంజూరు చేయించే లక్ష్యంతో ఫిబ్రవరి 11 నుంచి 14వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించామని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడించారు. ఈ స్పెషల్ క్యాంపెయిన్ ద్వారా 462 మంది కౌలు రైతులను రుణాల మంజూరుకు బ్యాంకుల వద్దకు తీసుకువెళ్లి 126 మంది రైతులకు రూ.50.92 లక్షల రుణాలు మంజూరు చేయించడం జరిగిందన్నారు.



జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు 1379 మంది కౌలు రైతులకు పంటరుణాలుగా రూ.701.47 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కౌలు రైతులకు రుణాల మంజూరుకు సంబంధించి రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి దృష్టికి తీసుకువెళ్లడంతో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి నుంచి జిల్లాలోని బ్యాంకుల కంట్రోలర్లకు కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలంటూ ఆదేశాలు వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు కౌలు రైతులను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బ్యాంకుల వద్దకు తీసుకువెళ్లి రుణాలు మంజూరు చేయించేందుకు ప్రత్యేక క్యాంపెయిన్ చేపట్టామని కలెక్టర్ వెల్లడించారు. స్పెషల్ క్యాంపెయిన్ లో భాగంగా ఏపి గ్రామీణ వికాస్ బ్యాంకు 111 మందికి రూ.44.82 లక్షలు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా 8 మందికి రూ.3.1 లక్షలు, ఎస్.బి.ఐ. ద్వారా నలుగురికి రూ.2 లక్షలు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ముగ్గురకు రూ.1 లక్ష మంజూరు చేశాయన్నారు. జిల్లాలో ఈ ఏడాది యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ద్వారా 361 మందికి, ఏపి గ్రామీణ వికాస్ బ్యాంకు ద్వారా 494 మందికి, స్టేట్ బ్యాంకు ద్వారా 318 మందికి, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా 91 మందికి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ద్వారా 54 మందికి, రైతు సేవాసహకార సంఘం, పోలిపల్లి ద్వారా 32 మందికి, కెనరా బ్యాంకు ద్వారా 14 మందికి, ఇండియన్ బ్యాంకు ద్వారా ఐదుగురికి, పంజాబ్ నేషనల్ బ్యాంకు ద్వారా ఇద్దరికి రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు.

## చెత్త నుంచి సంపద సృష్టిపై దృష్టి సారించాలి

పారిశుధ్య వివరాలు యాప్ నందు నమోదుకావాలి

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం,ః : జిల్లాలో గృహాల నుంచి సేకరిస్తున్న చెత్త నుంచి సంపదను సృష్టించే దానిపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. తడి,పొడి చెత్తలను వేరుచేసి,వర్మీకం పోస్టుల ద్వారా సంపద సృష్టించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. దీనికి ఈఓపీఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలు బాధ్యత వహించాలని కలెక్టర్ సూచించారు. పట్టణ, గ్రామాల్లో చేపట్టిన పారిశుధ్య వివరాలను యాప్ నందు నమోదుకావాలని అన్నారు. యాప్ నందు పారిశుధ్య వివరాలు నమోదు చేయకపోయినా, పారిశుధ్య పనులు చేపట్టకపోయినా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్, ఎంఎస్ఎంఈల సర్వేపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్మీకంపోస్టుకు జిల్లాలో మంచి గిరాకీ ఉందని, అటువంటి వర్మీకంపోస్టును చెత్త నుంచి తయారు చేయవచ్చన్న సంగతిని కలెక్టర్ గుర్తు చేశారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో కంపోస్టులను ఏర్పాటుచేసి సంపదను సృష్టిస్తున్నారని, అదేవిధంగా వీలైనన్ని సంపద కేంద్రాలను ఏర్పాటుచేసుకో గలిగితే గ్రామాల పారిశుధ్యంతో పాటు ఆదాయం లభిస్తుందని తెలిపారు. అనంతరం ఎంఎస్ఎంఈల(సూక్ష్మ,చిన్న మరియు మధ్య తరహా సంస్థలు) సర్వే గురించి మాట్లాడుతూ సర్వేను సకాలంలో పూర్తిచేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రతి సచివాలయ పరిధిలో రోజుకు కనీసం ఐదు ఎం.ఎస్.ఎం.ఈల సర్వే చేయాలని లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, ఆ దిశగా సర్వే




పూర్తిచేయాలని కలెక్టర్ తేల్చిచెప్పారు. ఈ విషయంలో సంబంధిత అధికారులను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని, ఎంపీడీఓలు, మునిసిపల్ కమిషనర్లు ప్రతి రోజూ పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, మునిసిపల్ కమిషనర్ సిహెచ్. వెంకటేశ్వర్లు, డ్వామా పథక సంచాలకులు కె.రామచంద్రరావు, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్, ఎంపీడీఓలు, మునిసిపల్ కమిషనర్లు, ఈఓపీఆర్డీలు,పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారాసిటమాల్ వాడుతున్నారా.. అరచేతుల్లో మీ ప్రాణాలు!




జ్వరం, తలనొప్పి వచ్చినప్పుడు వెంటనే మనకు గుర్తొచ్చేదేంటి. పారాసిటమాల్ ట్యాబ్లెటే కదా. ఇప్పుడు చెప్పబోయే విషయం తెలిస్తే ఆ మెడిసిన్ వేసుకోవడానికే భయపడతారు.ద సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఇటీవల ఓ నివేదిక విడుదల చేసింది. అందులో పారాసెటమాల్ సహా 50 రకాల మెడిసన్లు నాణ్యంగా లేవని తేలింది. అనేది ఔషధాల భద్రత, సమర్థత, నాణ్యతను నిర్ధారించే అగ్రశ్రేణి ఔషధ నియంత్రణ సంస్థ. జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు వచ్చిన వెంటనే పారాసిటమాల్ వేసుకుంటాం. అయితే సీడీఎస్‌సీఓ రెగ్యులేటరీ అధికారులు నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పారసిటమాల్ లేదని చెప్పడం ఆందోళన కలిగిస్తోంది. పారాసెటమాల్‌తో సహా 50 రకాల మెడిసన్లు.. వైద్యులు సూచించిన ప్రమాణాలకు అనుగుణంగా లేవని పరిశోధనలో వెల్లడైంది. అంటే మందులు ఉద్దేశించిన విధంగా పని చేయకపోవచ్చు లేదా రోగులకు హాని కలిగించవచ్చు. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నిపుణులు.. వాఘోడియా (గుజరాత్), సోలన్ (హిమాచల్ ప్రదేశ్), జైపుర్ (రాజస్థాన్), హరిద్వార్ (ఉత్తరాఖండ్), అంబాలా, ఇండోర్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ నుంచి డ్రగ్ శాంపిల్స్ తీసుకున్నారు. నిబంధనలు అతిక్రమించిన ఫార్మాస్యూటికల్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని డ్రగ్ కంట్రోలర్ అధికారులు చెబుతున్నారు. డ్రగ్స్ నాణ్యతలో రాజీపడకూడదని స్పష్టం చేస్తున్నారు.

## పామాయిల్ కంటే చౌకగా సన్‌ఫ్లవర్ ఆయిల్

**పోటీపడి ధర తగ్గించిన రష్యా,ఉక్రెయిన్**



ముంబై: రష్యా-ఉక్రెయిన్ పోరాటం సన్‌ఫ్లవర్ ఆయిల్‌కీ విస్తరించింది. ఈ రెండు దేశా లు తమ సన్‌ఫ్లవర్ ఆయిల్ నిల్వలను వదిలించుకునేందు కు పోటీ పడి ధరలు తగ్గించాయి.దప్రస్తుతం టన్ను శుద్ధి చేయని సన్‌ఫ్లవర్ ఆయిల్‌ని ఈ రెండు దేశాలు ఇన్సూరెన్స్, రవాణా ఖర్చులతో కలిపి 940 డాలర్లకే (సుమారు రూ.78,452) విక్రయిస్తున్నాయి. ఇదే సమయంలో టన్ను ముడి పామాయిల్ ధర 950 డాలర్లు పలుకుతోంది. బీమా, రవాణా ఖర్చులు దీనికి అదనం. సాధారణంగా ముడి సన్‌ఫ్లవర్ ఆయిల్ ధర పామాయిల్ కంటే 100 డాలర్లు ఎక్కువగా ఉంటుంది.

**దిగుమతులు పెంచిన భారత్...**

ధర తగ్గడంతో భారత కంపెనీలు పెద్ద ఎత్తున సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ నెలలో రికార్డు స్థాయిలో ఐదు లక్షల టన్నుల ఆయిల్ దిగుమతి కోసం ఆర్డర్ పెట్టాయి. ఇందులో ఇప్పటికే 3.2 లక్షల టన్నులు భారత రేవులకు చేరింది. ప్రస్తుతం రిటైల్ మార్కెట్లో లీటర్ సన్‌ఫ్లవర్ వంట నూనె రూ.110 నుంచి రూ.120 మధ్య పలుకుతోంది. ఈ ధర ఇంకా తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## రోజూ కాఫీ తాగండి..ఆయుష్షును పెంచుకోండి.!

నేటికాలంలో చాలా మంది గంటలతరబడి కూర్చొంటున్నారు. ముఖ్యంగా డెస్కు ఉద్యోగాలు చేసేవారు గంటలతరబడి కూర్చులకే అతుక్కుపోతున్నారు. దీంతో వారు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. అయితే ఎక్కువ సేపు కూర్చొన్నప్పటికీ రోజూ కాఫీ తాగడం వల్ల మరణ ముప్పును తగ్గించుకుని ఆయుష్షును పెంచుకోవచ్చని తాజాగా అధ్యయనం ఒకటి తేల్చి చెప్పింది. ఈ విషయంలో కాఫీ ఆశ్చర్యకరమైన ఆయుధంగా పనిచేస్తుందని పరిశోధకులు అంటున్నారు. కాఫీ తాగని వారితో పోలిస్తే..ఎక్కువ సేపు కూర్చుని ఉన్నప్పటికీ..రోజూ కాఫీ తాగేవారు పలు కారణాల వల్ల మరణించే ముప్పు నుంచి తప్పించుకుంటున్నారని అధ్యయనం వివరించింది. దాదాపు 10వేల మందిపై జరిపిన ఈ అధ్యయనంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. నిశ్చల జీవనశైలి కలిగి కాఫీ తాగే అలవాటు ఉండేవారిలో గుండెసంబంధిత సమస్యలతో మరణించే ముప్పు తక్కువగా ఉందని పరిశోధకులు తెలిపారు. ఎక్కువసేపు కూర్చుని కాఫీ తాగని వారితో పోలిస్తే రోజుకు 2.5కప్పుల కంటే ఎక్కువ కాఫీ తాగే వారిలో మొత్తంగా మరణాల ముప్పు తక్కువగా ఉందని పరిశోధకులు ఈ అధ్యయనంలో తేలిపారు. ఈ అధ్యయనం వివరాలను సైన్స్ అలర్ట్ లో ప్రచురించారు.



**కాఫీ తాగడం వల్ల ప్రయోజనాలు..........**

కాఫీని తాగితే మరిన్ని ప్రయోజనాలు ఉన్నాయి. కాఫీలో కొన్ని రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి కొన్ని రకాల వ్యాధులకు చెక్ పెడతాయి. ఒక కప్పు కాఫీ తాగడం వల్ల ఎనర్జీ లెవల్స్ కూడా పెరుగుతాయి. శరీరంలో జీవక్రియలు చురుగ్గా ఉండేందుకు కాఫీ ఉపయోగపడుతుంది. అయితే ఒక్క కప్పు కాఫీ తాగితే ఈ ప్రయోజనం పొందవచ్చు. తక్కువ కాఫీ తాగడం వల్ల లివర్ కు రక్షణగా ఉంటుంది. హార్ట్ స్ట్రోక్స్, నరాలను ఉత్తేజపరచడం, మతిమరుపు, వంటి వాటికి కాఫీతో చెక్ పెట్టవచ్చు. పైన తెలిపిన విషయాలు కేవలం ప్రాథమిక సమాచారం మేరకు మాత్రమే. ఆరోగ్యానికి సంబంధించి వైద్యుల సూచనలు పాటించడమే ఉత్తమం.

## అయోధ్య రామమందిరం పైకప్పు లీకేజీ



వర్షం కురిసినప్పుడు అయోధ్య రామమందిరం పైకప్పు నుంచి గర్భ గుడిలోకి నీరు లీక్ అవుతోందని ఆలయ ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ తెలిపారు. నీటి లీకేజీ కారణంగా భక్తులు పూజలు చేయడం కష్టంగా మారుతుందన్నారు. ఇలా ఎందుకు జరుగుతోందో అర్థం కావడం లేదని చెప్పారు. దీనిపై మందిర కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా స్పందించారు. ఆలయ పైకప్పుకు వాటర్ ప్రూఫింగ్ చేయిస్తామన్నారు. నీటి లీకేజీకి డిజైన్ సమస్య కాదని ఆయన స్పష్టం చేశారు.

## రోమన్ సమాధిలో 2 వేల ఏండ్ల నాటి రెడ్ వైన్.

న్యూఢిల్లీ : స్పెయిన్‌లోని కర్మోనాలో గల ఒక రోమన్ సమాధిలో 2 వేల ఏండ్ల నాటి పురాతన రెడ్ వైన్‌ను పురావస్తు శాస్త్రవేత్తలు గుర్తించారు. దీంతో ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన వైన్‌గా ప్రస్తుతం వరకు ఉన్న క్రీ.శ.4వ శతాబ్దం నాటిదిగా చెప్తున్న వైన్ రికార్డును ఈ రోమన్ వైన్ చేజిక్కించుకుంది. పీహెచ్ విలువ తదితర అనేక రసాయన పరీక్షల అనంతరం తాజాగా కనుగొన్న ఈ పాత వైన్ స్వచ్ఛమైనదేనని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. అయితే ఇది ఏ రకం వైన్ అనేది పరిశీలించడానికి నాటి శాంపిళ్లు ఏవీ లేవని తెలిపారు.పురుషుడి అస్థి పంజరం వైన్‌లో మునిగి ఉందని.. తద్వారా ఆ కాలంలో మహిళలు వైన్ తాగడంపై నిషేధం ఉందని వారు చెప్తున్నారు.



## దేవుడితో కలిసి ఆవాసం..స్వర్గంలో ప్లాట్లు అమ్ముతున్న స్పానిష్ చర్చి

మార్స్‌పైనో, చంద్రుడిపై రియల్ ఎస్టేట్ అంటే తెలుసు.. కానీ, స్వర్గంలోనూ రియల్ ఎస్టేట్ నడుస్తున్నదన్న విషయం మీకు తెలుసా? తెలియకపోతే వెంటనే తెలుసుకోండి. వీలైతే వెంటనే ఓ ప్లాట్ కొనేయండి. ఆలస్యం చేస్తే మాత్రం ఆశాభంగం. అవునండీ బాబూ.. స్వర్గంలో రియల్ ఎస్టేట్ నడిపిస్తున్నాడో స్పానిష్ చర్చి పాస్టర్. రేటు ఎంత అని అనుకుంటున్నారు? ఒక చదరపు మీటరుకు రూ.8 వేలు. దీనికి సంబంధించిన బ్రోచర్, ఓ టిక్‌టాక్ ఇన్‌ఫ్లుయెన్సర్ చేసిన వీడియో ప్రస్తుతం ట్రెండింగ్‌గా మారింది. ఇంకా ఆ పాస్టర్ చెప్తున్నాడో తెలుసా.. స్వర్గంలో నివాసం ఉండేందుకు ఇప్పటికే దేవుడితో చర్చలు కూడా పూర్తయ్యాయట. 2017లో ఓసారి దేవుడితో మీటింగ్‌లో ఈ అంశం ప్రస్తావనకు రాగా, రియల్ ఎస్టేట్‌కు దేవుడు అనుమతి కూడా ఇచ్చాడట. దేవుడితో పాటు, దేవుడి ఇంటికి పక్కనే నివాసం ఉండే గ్యారెంటీ కూడా ఉందట. స్వర్గానికి మెట్లు.. మేఘాల మధ్య ఓ ఇల్లు.. భార్యభర్తలు, పిల్లలతో కలిసి ఆ మెట్లు ఎక్కుతూ ఇంటి వైపు వెళ్తున్నట్టు క్రియేట్ చేసిన బ్రోచర్ నెట్టింట్లో వైరల్‌గా మారింది. మరో విషయమండోయ్.. స్వర్గంలో ప్లాట్లు కొనటానికి వీసా, జీపే, యాపిల్‌పే, అమెరికన్ ఎక్స్‌ప్రెస్, మాస్టర్ కార్డు, మాస్ట్రో కార్డు సదుపాయాలు కూడా ఉన్నాయ్. పైగా ఇన్‌స్టాల్‌మెంట్ సదుపాయం కూడా కల్పించారు. ఆశ్చర్యకర విషయం ఏమిటంటే.. ఈ ఆఫర్ నమ్మి ఎంతోమంది వేల డాలర్లు పోసి జాగాలు కొనేస్తున్నారట. స్వర్గంలో రియల్ ఎస్టేట్ బిజినెస్ ఇదే తొలిసారి కాదు.. 2023లో దక్షిణాఫ్రికాలో ఓ పాస్టర్ కూడా తన ఫాలోవర్ల భూములు, ఆస్తులు అమ్మించి.. స్వర్గంలో జాగా కొనిపించడం గమనార్హం.



# తమలపాకుతో బోలెడు లాభాలు..

**ఆరోగ్యం బాలేనప్పుడు ఇలా చేశారంటే తక్షణ ఉపశమనం పొందొచ్చు**

దక్షిణాదిలో చాలా ఇళ్లలో భోజనం తర్వాత తాంబూలం వేసుకునే ఆచారం ఉంది. ఇప్పుడు అది తగ్గి ఉండవచ్చు. కానీ రెగ్యులర్‌గా తినేవాళ్లు చాలా మంది ఉన్నారు. ఆయుర్వేదం ప్రకారం తమలపాకు ప్రాముఖ్యత నోటిని శుభ్రపరచడానికి మాత్రమే పరిమితం కాదు. ఇది అనేక శారీరక సమస్యలను కూడా దూరం చేస్తుంది. వేసవిలో చాలా మందికి ముక్కు నుంచి రక్తం వస్తుంది. ఈ సమస్య నివారణకు తమలపాకు చాలా ప్రభావవంతంగా ఉంటుంది. తమలపాకు రక్తం త్వరగా గడ్డకట్టేలా చేస్తుంది. తమలపాకు బ్యాక్టీరియాతో పోరాడుతుంది. కాబట్టి మొటిమలు, దద్దుర్లు వంటి చర్మ సమస్యలను ఇట్టే నివారిస్తుంది. ఆర్థరైటిస్ నొప్పిని తగ్గించడంలో తమలపాకులు కూడా ప్రభావవంతంగా పనిచేస్తాయి. తమలపాకును రోజూ తినడం వల్ల కీళ్లనొప్పులు నయం అవుతాయి. తమలపాకును క్రమం తప్పకుండా తినడం వల్ల శరీరంలో జీవక్రియ రేటు పెరుగుతుంది. జీవక్రియ రేటు పెరిగినప్పుడు బరువు తగ్గడం సులభం అవుతుంది. తమలపాకు పానీయం కూడా జలుబు నుంచి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. తమలపాకులను నీళ్లలో వేసి మరిగించి ఆ నీటిని తాగడం వల్ల జలుబు పోరాడి ఉపశమనం లభిస్తుంది. దీనితో పాటు తమలపాకు నీటిని తాగడం వల్ల జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. తమలపాకు నీటిని తాగడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. గ్యాస్ సమస్య తొలగిపోయి గుండె మంట నుంచి ఉపశమనం కలిగిస్తుంది.





# డయాబెటిస్ బాధితులకు అలెర్ట్..

## ప్రతిరోజూ ఇలా నడిస్తే మీ బ్లడ్ షుగర్?ఫుల్ కంట్రోల్?!

మధుమేహం చాలా క్లిష్టమైన వ్యాధి. ఈ వ్యాధిని అదుపులో ఉంచుకోవాలి. లేకపోతే, గుండె, మూత్రపిండాలు, కళ్ళు, నరాలు సహా శరీరంలోని అనేక అవయవాలు తీవ్రంగా దెబ్బతింటాయి. కాబట్టి బ్లడ్ షుగర్ అదుపులో ఉంచుకోవడానికి ప్రయత్నించాలి. ఇక రక్తంలో గ్లూకోజ్ స్థాయిని అదుపులో ఉంచుకోవాలంటే ముందుగా స్వీట్లు, ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్ చేసిన ఫుడ్ తినడం మానేయాలి. దానితో పాటు, ప్రతిరోజూ తగినంత సమయం నడవడం ముఖ్యం. అప్పుడే చక్కెరతో ఆరోగ్యంగా జీవించవచ్చు. కానీ ఇక్కడ ప్రశ్న ఏమిటంటే, రోజుకు ఎంత సమయం వాకింగ్ చేస్తే బ్లడ్ షుగర్ నియంత్రణలో ఉంటుంది? దీనికి సమాధానం తెలుసుకోవాలి. అప్పుడు మాత్రమే మీరు అనుకున్న ప్రయోజనాలు పొందగలుగుతారు. వాకింగ్ మధుమేహ రోగులకు రెండు విధాలుగా ప్రయోజనం చేకూరుస్తుంది. మొదటిది నడక అనేది శారీరక వ్యాయామం. కాబట్టి, ఈ వ్యాయామం చేయడం వల్ల అదనపు కేలరీలు ఖర్చవుతాయి. ఫలితంగా శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. రెండవది, వాకింగ్ శరీరంలో ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. అందువల్ల, శరీరంలోని కణాలు రక్తంలో ఉన్న గ్లూకోజ్‌ను ఉపయోగించుకోవచ్చు. దీని కారణంగా చక్కెర స్థాయి తగ్గుతుంది. అందువల్ల మధుమే రోగులందరూ క్రమం తప్పకుండా వాకింగ్ చేయాలని వైద్యులు చెబుతుంటారు. 40 ఏళ్లు వచ్చిన తర్వాత కండరాలు క్షీణించడం ప్రారంభిస్తాయి. ఇది చాలా సాధారణ శారీరక ప్రక్రియ. అయితే, డయాబెటిక్ రోగుల శరీరం కండరాలను కోల్పోయినప్పుడు, రక్తంలో చక్కెర స్థాయి చాలా పెరుగుతుంది. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలంటే, ఈ వ్యాధితో బాధపడేవారు కండరాల బలాన్ని పెంచుకోవాలి. దీనికోసం వాకింగ్ కోసం రోజులో కొంత సమయం కేటాయించండి . మీరు దాని నుండి ప్రయోజనం పొందుతారు. బ్లడ్ షుగర్ అదుపులో ఉండాలంటే రోజులో కనీసం 45 నిమిషాల పాటు నడవాలి. స్టెప్పుల విషయానికొస్తే కనీసం 6 వేల అడుగులు నడవాలి అయితే రోజుకు 9 నుంచి 10 వేల అడుగులు నడవగలిగితే. అప్పుడు మీరు ఎక్కువ లాభం పొందుతారు. అలాగే, రోజులో మీరు వాకింగ్ సమయాన్ని 3 భాగాలుగా విభజించుకోవాలి. అల్పా హారం, భోజనం, రాత్రి భోజనం తర్వాత 15 నిమిషాలు నడవడం మంచిది. ఇలా చేయడం వల్ల షుగర్‌ని సులభంగా నియంత్రించు కోవచ్చు. అలాగే ఆహారం త్వరగా జీర్ణం అవుతుంది.



# ఐఫోన్‌ని తలదన్నే ఫోన్‌ని దించుతున్న కంపెనీ



ఐఫోన్ అంటే కెమెరా క్వాలిటీ. ఈ క్వాలిటీతో సినిమాలు తీసేయచ్చు. అంతలా ఐఫోన్ గుర్తింపు దక్కించుకుంది. ఉండేది 48 మెగా పిక్సెల్ కెమెరా కానీ సినిమా రేంజ్ లో షాట్స్ ని తీయచ్చు. అయితే బ్యాటరీ విషయంలో మాత్రం తక్కువ సామర్థ్యంతో వస్తుంది. దీని వల్ల యూజర్లు తమ వెంట పవర్ బ్యాంకులు పట్టుకెళ్లాల్సిన పరిస్థితి. అయితే ఇప్పుడు ఐఫోన్ ని తలదన్నేలా ప్రముఖ కంపెనీ అత్యుత్తమ కెమెరా క్వాలిటీతో, అద్భుతమైన బ్యాటరీ బ్యాకప్ తో 5జీ స్మార్ట్ ఫోన్ ని లాంఛ్ చేసేందుకు సిద్ధమైందని టెక్ నిపుణులు చెబుతున్నారు. టెక్ నిపుణులు చెబుతున్న దాని ప్రకారం నోకియా కంపెనీ ప్రస్తుతం మార్కెట్లో ఉన్న పోటీని తట్టుకోవడం కోసం అత్యుత్తమ ఫీచర్స్ తో ఫోన్ ని తయారు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడు టాప్ ఫోన్ తయారీ కంపెనీల్లో ఒకటిగా ఉన్న నోకియా ఆ తర్వాత పోటీలో వెనకబడిపోయింది. దీంతో ఈసారి గ్రాండ్ ఎంట్రీ ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో నోకియా మ్యాజిక్ మ్యాక్స్ 5జీ స్మార్ట్ ఫోన్ అత్యుత్తమ కెమెరా ఫీచర్ తో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవు తున్నట్లు తెలుస్తోంది. 6.5 అంగుళాల డిస్ప్లేతో 120 హెడ్జెస్ రిఫ్రెష్ రేటుతో వస్తుంది. 8 జీబీ ర్యామ్ లేదా 12 జీబీ, 16 జీబీ, 16 జీబీ ర్యామ్ ఆప్షన్స్ తో వస్తుందట. 256 జీబీ లేదా 512 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ తో వస్తున్నట్లు సమాచారం. బ్యాటరీ ఏకంగా 7500 ఎంఏహెచ్ లేదా 7950 ఎంఏహెచ్ లేదా 8000 ఎంఏహెచ్ సామర్థ్యంతో వస్తున్నట్లు సమాచారం. 180 వాట్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్ తో వస్తుందట. ఒకసారి ఛార్జ్ చేస్తే మూడు రోజులు పవర్ బ్యాకప్ ఉంటుందని సమాచారం.

**ఇక కెమెరా ఫీచర్స్ విషయానికొస్తే....**

ప్రైమరీ కెమెరాగా 200 మెగా పిక్సెల్ కెమెరాని ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇది ఐఫోన్ లో ఉన్న కెమెరాతో పోలిస్తే నాలుగు రెట్లు ఎక్కువ. ఇక 50 మెగా పిక్సెల్ సెల్ఫీ కెమెరాతో వస్తుంది. ఇవి కాకుండా మరో రెండు కెమెరాలు ఒకటి 64 మెగాపిక్సెల్, మరొకటి 48 మెగా పిక్సెల్ తో వస్తుందట. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7 ప్రొటెక్షన్ తో వస్తున్నట్లు సమాచారం. ఆండ్రాయిడ్ 13 ఆపరేటింగ్ సిస్టంతో క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8 జెన్ 2 5జీ సీపీయూతో వస్తున్నట్లు తెలుస్తోంది. ఇక దీని ధర విషయానికి వస్తే.. రూ. 44,900గా నిర్ణయించినట్లు తెలుస్తోంది. త్వరలోనే భారత మార్కెట్లో లాంఛ్ చేయబోతున్నట్లు సమాచారం. ఒకవేళ ఈ ఫీచర్స్, స్పెసిఫికేషన్స్ నిజమైతే కనుక ఈ బడ్జెట్ లో ఐఫోన్ తో పోలిస్తే ఈ నోకియా మ్యాజిక్ మ్యాక్స్ 5జీ బెటర్ స్మార్ట్ ఫోన్ అవుతుందని టెక్ నిపుణులు చెబుతున్నారు.

బంగారం ప్రియులకు గోల్డెన్ న్యూస్ ఇది.. గత కొద్దిరోజులుగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. రూ. 75 వేల మార్క్ అందుకున్న బంగారం ధర.. భారీగా తగ్గి రూ. 73 వేల మార్క్ దగ్గర కొనసాగుతోంది. మూడు రోజుల వ్యవధిలో సుమారు రూ. వెయ్యికి పైగా తగ్గింది. ఈ తరుణంలో దేశంలోని పలు ప్రధాన నగరాల్లో మంగళవారం బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,240గా ఉండగా, 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 72,220 వద్ద కొనసాగుతోంది. మరి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో వెండి, బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా..!

దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,390 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,370 వద్ద కొనసాగుతోంది. అటు ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,240 వద్ద కొనసాగుతుండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,220గా ఉంది.

**తెలుగు రాష్ట్రాల్లో ఇలా....**

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,240గా ఉండగా.. 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 72,220గా ఉంది. ఇక ఏపీలోని ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖపట్నంలోనూ ఇదే ధర కొనసాగుతోంది.

**వెండి ధరలు ఇలా..**

వెండి కూడా బంగారం బాటలోనే పయనిస్తోంది. గత మూడు రోజులుగా వెండి రూ. 2400 మేరకు తగ్గింది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, పూణే నగరాల్లో కిలో వెండి రూ. 91,600 ఉండగా.. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి రూ. 96,100 వద్ద కొనసాగుతోంది.



# ఆసీస్‌పై టీమిండియా విజయం..

# హిట్‌మ్యాన్ ఖాతాలో రికార్డుల వెల్లువ




టీ20 వరల్డ్‌కప్ 2024లో భాగంగా ఆస్ట్రేలియాతో నిన్న జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించి సెమీస్‌కు చేరిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ తుఫాన్ ఇన్నింగ్స్ (41 బంతుల్లో 92బీ 7 ఫోర్లు, 8 సిక్సర్లు) ఆడి టీమిండియా విజయంలో ప్రధానపాత్ర పోషించాడు.దహిట్‌మ్యాన్ మెరుపు ఇన్నింగ్స్‌తో విరుచుకుపడటంతో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. ఛేదనలో తడబడిన ఆస్ట్రేలియా 181 పరుగులకే ( 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి) పరిమితమై 24 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ట్రవిస్ హెడ్ (76) ఆసీస్‌ను గెలిపించేందుకు విఫలయత్నం చేశాడు. అర్ష్‌దీప్ సింగ్ (3/37), కుల్దీప్ యాదవ్ (2/24) ఆసీస్ విజయాన్ని అడ్డుకున్నారు. బుమ్రా, అక్షర్ తలో వికెట్ తీశారు. సునామీ ఇన్నింగ్స్‌తో చెలరేగి టీమిండియాను గెలిపించిన రోహిత్ శర్మకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

ఈ మ్యాచ్‌లో రోహిత్ సాధించిన రికార్డులు..

అంతర్జాతీయ టీ20ల్లో 200 సిక్సర్ల మైలురాయిని అందుకున్న తొలి బ్యాటర్‌గా ప్రపంచ రికార్డు, అంతర్జాతీయ క్రికెట్‌లో (మూడు ఫార్మాట్లలో) ఒకే ప్రత్యర్థిపై (ఆస్ట్రేలియాపై) అత్యధిక సిక్సర్లు (132 సిక్సర్లు) కొట్టిన బ్యాటర్‌గా రికార్డు, బాబర్ ఆజమ్‌ను (4145) అధిగమించి అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక పరుగుల రికార్డు (4165), టీ20 వరల్డ్‌కప్‌లో అత్యధిక స్కోర్ (92) సాధించిన భారత కెప్టెన్‌గా రికార్డు, పొట్టి ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ మ్యాచ్ అవార్డు అందుకున్న తొలి భారత కెప్టెన్‌గా రికార్డు, అంతర్జాతీయ క్రికెట్‌లో ఓపెనర్‌గా అత్యధిక సిక్సర్లు (529), అంతర్జాతీయ క్రికెట్‌లో 19000 పరుగులు పూర్తి చేసుకున్న నాలుగో భారత బ్యాటర్‌గా రికార్డు, టీ20 వరల్డ్‌కప్‌లో ఓ మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్లు (8) బాదిన భారత బ్యాటర్‌గా రికార్డు, ప్రస్తుత ప్రపంచకప్ (2024)లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ (19 బంతుల్లో) రికార్డు.

# నీరు ఎక్కువగా తాగడం వల్ల బరువు అదుపులో ఉంటుందనేది నిజమేనా?నీళ్లను ఇలా తాగితే బరువు త్వరగా తగ్గుతారా?



మానవ శరీరంలో ఎక్కువ శాతం నీటిని కలిగి ఉంటుంది.. శరీరాన్ని ఎప్పుడూ హైడ్రేడ్ గా ఉంచాలని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఎక్కువగా నీటిని తాగుతూ ఉండాలి.. నీరు ఎక్కువగా తాగడం వల్ల బరువు అదుపులో ఉంటుందనేది నిజమేనా? నిజానికి నీరు తాగడం వల్ల శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. నీరు తాగడం వల్ల కేలరీలు కూడా వేగంగా కరిగిపోతాయని అంటున్నారు.. మరి ఇందులో నిజమేంత ఉందో తెలియాలంటే కాస్త వివరంగా తెలుసుకుందాం. మాములుగా నీటిని రోజుకు మూడు నుంచి నాలుగు లీటర్లు వరకు తాగాలని నిపుణులు చెబుతున్నారు.. మీరు బరువు తగ్గాలని ఆలోచిస్తున్నట్లయితే, సరైన పద్ధతిలో నీరు త్రాగండి. మీరు బరువు తగ్గాలనుకుంటే, ఆహారం తీసుకున్న అరగంట తర్వాత లేదా తినడానికి 2 గంటల ముందు ఎల్లప్పుడూ నీరు త్రాగాలి.. నీళ్లు తాగితే ఎక్కువ సేపు కడుపు నిండిన భావన కలుగుతుంది.. అతిగా తినకుండా ఉంటారు. మీరు పరిమితుల్లో తినేటప్పుడు, బరువు పెరిగే ప్రమాదం తగ్గుతుంది. అలాగే, మీరు చిరుతిండికి దూరంగా ఉండండి. ఈ నీటిని తీసుకోవడం వల్ల అనేక సమస్యలు దూరం అవుతాయి.. ముఖ్యంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగితే అనేక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది శరీరానికి పోషకాలను అందించడంతో పాటు శరీరంలోని మురికిని కూడా తొలగిస్తుంది.. అలాగే వారానికి ఒకసారి నీటి ఉపసవాసం చెయ్యడం మంచిది.. కొంతమంది ఇలా 8 రోజుల పాటు నిరంతరం చేస్తుంటారు. అయితే ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఇలా చేయడం వల్ల ఆయాసం, తల తిరగడం, బలహీనత వంటి సమస్యలు వస్తాయి.. అందుకే ఒక్కసారి తీసుకోవాలి.. ఇది గుర్తుంచుకోవాలి. ప్రయత్నించే ముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించ వలసిందిగా మనవి.

# బాలయ్య నటించిన మాస్ మసాలా మూవీ 'డాకు మహారాజ్' ఎలా ఉందంటే

### సినిమా రివ్యూ: 'డాకు మహారాజ్'

నటీనటులు: నందమూరి బాలకృష్ణబీ ప్రగ్యాజైస్వాల్, బాబీ దేవోల్, శ్రద్ధా శ్రీనాథ్, మకరంద్‌దేశ్ పాండే, చాందిని చౌదరి, ఊర్వశి రౌతేలా, సచిన్ ఖేడేకర్, హిమజ, దివి, హర్షవర్ధన్ తదితరులు. కెమెరా: విజయ్‌కార్తిక్, ఎడిటింగ్: నిరంజన్ దేవరమానే, రూబెన్ సంగీతం: ఎస్.ఎస్. థమన్ నిర్మాణ సంస్థలు: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా నిర్మాతలు: నాగవంశీ, సాయి సౌజన్య దర్శకత్వం: కె.ఎస్.రవీంద్ర (బాబీ) మాస్ యాక్షన్ సినిమాలకు కేరాఫ్ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ.. ఆయనతో సినిమా అంటే దర్శకులకు ప్రత్యేకమైన ఉత్సాహం ఉంటుంది. సినిమా ప్రకటించి, విడుదల చేసిన గ్లింప్స్‌తోనే ఈ చిత్రం ఎంత మాసీగా ఉంటుందో చూపించాడు దర్శకుడు బాబీ. బాలయ్యలో మరో యాంగిల్ చూపించే ప్రయత్నం అనిపించింది. ఆయన నటించిన ఈ చిత్రం సంక్రాంతి గిఫ్ట్‌గా ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రంతో బాలయ్య హిట్ అందుకున్నాడా? సంక్రాంతి హిట్ పరంపరను కొనసాగించాడా? సంక్రాంతి హిట్‌కు బోణీ కొట్టాడా? అన్నది చూద్దాం. చిత్తూరు జిల్లా మదనపల్లికి చెందిన కృష్ణమూర్తి(సచిన్ ఖేద్కర్)విద్యావేత్త. ఓ పెద్ద స్కూల్‌ని నడుపుతుంటాడు. తనకు పెద్ద కాఫీ ఎస్టేట్ ఉంటుంది. దాన్ని లీజుకి తీసుకున్న స్థానిక ఎమ్మెల్యే త్రిమూర్తులు (రవి కిషన్) అక్కడ వన్య మృగాలను అక్రమంగా తరలిస్తుంటాడు. త్రిమూర్తులు అరాచకాలు హద్దుమీరడంతో పోలీసులు ఆశ్రయిస్తాడు కృష్ణమూర్తి. దీంతో పగ పెంచుకున్న త్రిమూర్తులు, కృష్ణమూర్తి మనవరాలు వైష్ణవికి ప్రాణహాని తలపెట్టడానికి కిడ్నాప్ చేస్తాడు. ఈ ఆపద నుంచి గట్టెక్కించడానికి ఆ ఇంట్లో పని చేస్తున్న మకరంద్ దేశపాండే చంబల్‌లోని మోస్ట్ వాంటెడ్ మహారాజ్ (బాలకృష్ణ)కు కబురు పెడతాడు. మహారాజ్ నానాజీగా పేరు మార్చుకొని ఆ పాపకు చ రక్షణగా ఉండటానికి వస్తాడు. అసలు ఈ మహారాజ్ ఎవరు? ఆ పాపకి తనతో వున్న సంబంధం ఏమిటి? ఈ కథలో బల్వంత్ ఠాకూర్ (బాబీ డియోల్) నందిని (శ్రద్ధా శ్రీనాథ్) ఎవరు? అసలు మహారాజ్, నానాజీగా పేరు ఎందుకు మార్చుకున్నాడు.







తన శత్రువర్గం ఎవరు అన్నది తెరపైనే చూడాలి. ఆట షురూ అంటూ పక్కా మాస్ యాంగిల్‌లో ఎంట్రీ ఇచ్చారు బాలయ్య. దిగటమే ఊచ కోత. ఇలాంటి మాస్ కథలను కొత్తగా చూపించలాంటే దర్శకులకు సవాలే. బాలయ్యలో పక్కా యాక్షన్ సినిమా అంటే అన్ని సమపాళ్లల్లో ఉండాలి. ఏదీ కూడా అటు ఇటు కాకూడదు. ఎందుకంటే బాలయ్య మాస్ యాక్షన్ సినిమాలకు డిక్షనరీవాంటి నటుడు. ఆయన డిక్షనరీలో ఇలాంటి మాస్ సినిమాలెన్నో. ఆ విషయంలో దర్శకుడ బాబీ బ్యాలెన్స్‌డ్ ఉన్నారు. కథ రొటీన్ అయినా తెరకెక్కించడంలో దర్శకుడు కొత్తదనం, ఎఫర్ట్ కనిపించింది. బాలకృష్ణకు పర్ఫెక్ట్‌గా యాప్ట్ అయ్యే కథకు చంబల్ ప్రాంతానికి తరలించి కథకు కొత్త కలర్ పూశారు. కథా నేపథ్యం మాత్రమే కాదు. యాక్షన్ పార్ట్ మొత్తం సగటు తెలుగు, మాస్ కమర్షియల్ సినిమాకి భిన్నంగా హాలీవుడ్ స్లీక్ యాక్షన్‌ని తలపించేలా చేశారు. హీరో ఎప్పుడూ చెడు మీద పోరాటం చేసి గెలుస్తాడు. అది పరమ రొటీన్ ఫార్మెట్ అయినా స్క్రీన్ ప్లే, యాక్షన్ లో చూపించిన వైవి?ధ్యం ఈ చిత్రానికి కొత్త తరహా గ్లామర్ తీసుకొచ్చింది. కృష్ణమూర్తి కుటుంబం, పాప, ఎమ్మెల్యే త్రిమూర్తులు, అతడి తమ్ముడు ఈ మూడు పాత్రలు చుట్టూ తిరిగిన కథ కాస్త నెమ్మదిగా సాగుతాయి. నానాజీగా బాలయ్య ఎంట్రీతో సినిమా జెట్ స్పీడ్ అందుకుంటుంది. ఫస్టాఫ్ పాప ఎమోషన్‌ని ఎలివేట్ చేయడానికి చాలా సమయం తీసుకున్నారు. మరోవైపు స్పెషల్ ఆఫీసర్ స్టీఫెన్ రాజ్ (షైన్ టామ్ చాకో) డాకు గురించి చేసే అన్వేషణ డాకూ పాత్ర పై ఆసక్తిని పెంచేలా ఉంటుంది. అక్కడ ఫైట్ సీక్వెన్స్ తర్వాత వచ్చే డబిడి దిబిడి సాంగ్ రాకతో థియేటర్ దద్దరిల్లింది. దర్శకుడు చెప్పినట్లుగా ఇంటర్వెల్ హైలెట్‌గా నిలిచింది. 15 నిమిషాల ఆ సీన్ అభిమానులకు పండగే. హీూంంవం) చీదీఖ) అసలు డాకూ మహారాజ్ అంటే ఏంటో, ఎవరో సెకెండాఫ్‌లో తెలుస్తుంది. నీటి కోసం అల్లాడుతున్న చంబల్ ప్రజల బాధ ప్రేక్షకులకు భావోద్వేగానికి కలిగిస్తుంది. ఆ సీన్‌లో సివిల్ ఇంజనీర్ సీతారామ్‌గా బాలయ్య కనిపించిన తీరు.. తనని డాకులా మార్చిన పరిస్థితులు బాలయ్య నేచర్‌కి సరిపడేలా ఉంది. అయితే ఇక్కడ బాలయ్యకు ఓవర్ హైప్ లేకుండా చాలా బ్యాలెన్స్‌గా చూపించారు. సెకండ్ హాఫ్‌లో హై అని చెప్పుకునే సన్నివేశాలు చాలానే ఉన్నాయి. కలెక్టర్ ప్యాలెస్ సీన్, విలన్ ఇంటి ముందు పోరాటఘట్టాలు, ఇసుక తుఫాన్ బ్యాక్ డ్రాప్‌లో వచ్చే యాక్షన్ ఎపిసోడ్ ప్రత్యేకంగా నిలుస్తాయి. అయితే సెకెండాఫ్ ఎక్కువ శాతం విలన్ కథే నడుస్తుంది. సినిమాలో ఉన్న హై మోమెంట్స్ పక్కన పెడితే విలన్ సీన్స్ కాస్త బోర్ కొట్టిస్తాయి. హింసాత్మక సన్నివేశాలు ఎక్కువే ఉన్నాయి.

### నటీనటులు, సాంకేతిక నిపుణుల పని తీరు..

బాలయ్యకు ఈ తరహా పాత్రలో కొత్తేమీ కాదు. అలవోకగా చేసుకెళ్లిపోతారు. దబిడిదిడిబే అనేలా లౌడ్ వాయిప్ లేకుండా స్మూత్‌గా బాలకృష్ణ పాత్రను తీర్చిదిద్దారు. బాలయ్య మాత్రం కొత్తగా కనిపించారు. అయితే మాస్ అంశాలను ఆకట్టుకోవడం బాలయ్య బలం. దాంతో పాటు భావోద్వేగ సన్నివేశాల్లో ఆయన పిండేస్తారు. కానీ ఈ సినిమాలో అది మిస్ అయింది. నీళ్లు అడిగిందన్న పాపానికి ఓ చిన్న పిల్లను, ఆ ఊరిని తగలబెట్టిన విలన్ గ్యాంగ్ ఇంటికి వెళ్లి ఊచ కోత కోసి, నందిని పాత్రధారి శ్రద్ధాతో పలికే సంభాషణల్లో బాలయ్య తరహా ఎమోషన్స్ మిస్ అయిన భావన కలిగింది. అక్కడక్కడా బాలయ్య తరహా పవర్‌ఫుల్ డైలాగ్‌లు వదిలి ఉంటే బావుండేది. ప్రగ్యా జైస్వాల్ పాత్ర ఓకే అనిపించింది. కలెక్టర్‌గా శ్రద్ధా శ్రీనాథ్ పాత్ర మంచి ప్రాధాన్యం ఉంది. నటన పరంగా కూడా ఆకట్టుకుంది. బాబీ డియోల్ ప్రజెన్స్ ఆకట్టుకుంది. ఊర్వశి రౌతేలా కాసేపు అలరించింది. దబిడిదిబిడి పాటతో ఉర్రూతలూగించింది. మకరంద్ దేశ్ పాండే చంబల్ బ్యాక్ డ్రాప్‌కి యాప్ట్ అయ్యారు. సచిన్ ఖేద్కర్, చాందిని చౌదరి, పాపగా నటించిన బాలనటి పాత్రలు డీసెంట్‌గా ఉన్నాయి. రవి కిషన్ పాత్ర గమ్మత్తుగా వుంటుంది. సందీప్ రాజ్ మేనరిజం, డైలాగ్ డిక్షన్ నవ్వులు పూయిస్తుంది. మిగతా ఆర్టిస్టులు పరిధి మేరకు నటించారు. బాలయ్యతో సినిమా అంటే తమన్‌కు డబుల్ ఎనర్జీ వస్తుంది. అఖండ తర్వాత మరోసారి పూనకాలు తెప్పించే ఆర్‌ఆర్ ఇచ్చాడు. ముఖ్యంగా ఇంటర్వెల్ కి ముందు వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లో తమన్ బీజీఎం థియేటర్ అదిరిపోయేలా చేసింది. డీఓపీ విజయ్ కన్నన్ విజువల్స్ రిచ్‌గా వున్నాయి. ఎడారిలో తీసిన సన్నివేశాలు డిఫరెంట్ ఎక్సఫీరియన్స్ ఇస్తాయి.

'ఎవరైనా చదవడంలో మాస్టర్స్ చేస్తారేమో, నేను మర్డర్లు చేయడంలో మాస్టర్స్ చేశా'..

'వార్నింగ్ చచ్చే వాడు కాదు చంపేవాడు ఇవ్వాలి'.

సింహం నక్కల మీదకి వస్తే వార్ అవ్వదురా.. ఇట్స్ కాల్డ్ హంటింగ్''

# 'గేమ్ ఛేంజర్'




### నటీనటులు: రామ్ చరణ్, కియారా అద్వాణీ, అంజలి, ఎస్. జె. సూర్య, సముద్రఖని, శ్రీకాంత్, రాజీవ్ కనకాల, జయరామ్, నరేష్ తదితరులు

కథ: కార్తీక్ సుబ్బరాజ్ సినిమాటోగ్రఫీ: తిరు ఎడిటింగ్: సమీర్ మహ్మద్, రుబెన్ సంగీతం: ఎస్. థమన్ నిర్మాత: దిల్ రాజు, శిరీష్ స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: ఎస్. శంకర్ 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాతో రామ్ చరణ్ గ్లోబల్ రేంజ్‌కి చేరుకున్నాడు. ఆ సినిమా తర్వాత చరణ్ ఏం సినిమా చేస్తాడో అని అంతా అనుకుంటున్న సమయంలో

# ఏఐ,విఎఫ్‌ఎక్స్ ల పై ముగిసిన రెండు రోజుల వర్క్ షాప్.

- రైటింగ్ రివల్యూషన్స్ ఆధ్వర్యంలో వర్క్ షాప్.
- దర్శకుల ప్రతిభ మెరుగుపడుతుంది... దర్శకుడు శ్రీరామ్.
- సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన ఉంటే సినిమా అద్భుతంగా తీయవచ్చు... శ్రీనివాస్
- ప్రతిభ వంతులైన దర్శకులను, రైటర్స్ ను తయారు చేయడమే తమ ధ్యేయం...నాగ వెంకట్.




హైదరాబాద్, **మరో ఉదయం:** సినిమా దర్శకులకు ,రచయితలకు, సినిమాటోగ్రాఫర్ లకు ఏఐ, విఎఫ్ఎక్స్ పై అవగాహన ఉంటే సినిమా అద్భుతంగా వస్తుందని , అదే విధంగా బడ్జెట్ కూడా తగ్గే అవకాశం ఉంటుందని ప్రముఖ సినీ దర్శకుడు శిరిన్ శ్రీరామ్ అన్నారు. రైటింగ్ రెవల్యూషన్ వ్యవస్థాపకులు నాగ వెంకట్ ఆధ్వర్యంలో నగరంలోని సుదరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏఐ, విఎఫ్ఎక్స్ లపై నిర్వహించిన రెండు రోజుల వర్క్ షాప్ ఆదివారం ముగిసింది. వర్క్ షాప్ ప్రారంభించిన శ్రీరామ్ మాట్లాడుతూ సినిమా రంగంలో రాణించాలనుకునే వారికి ఈ వర్క్ షాప్ చాలా ఉపయోగపడుతుందని అన్నారు.సినిమాలను క్రియేటివిటీ గా తీసేందుకు దర్శకులకు ఎంత గానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి నిత్యం వస్తున్న సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన కల్గి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.దర్శకులు తాము అనుకున్న ఎఫెక్ట్ రావాలంటే వీటిపై






అవగాహన ఉండాలి. అప్పుడే సంబంధిత నిపుణులతో చేయించుకునే అవకాశం ఉందన్నారు. అదే విధంగా సినిమాటోగ్రాఫర్ లకు సైతం అవగాహన ఉంటే షూటింగ్ సమయంలో ఏ షాట్ ఎలా తీయాలి అనే స్కిల్ వస్తుందన్నారు. నాగ వెంకట్ ఇలాంటి వర్క్ షాప్ లు నిర్వహించడం అభినందనీయమన్నారు.

### బడ్జెట్ తగ్గించవచ్చు...

ఏ ఐ విఎఫ్ఏక్స్ సూపర్ వైజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రోజు రోజుకు వస్తున్న కొత్త కొత్త అంశాలను అందిపుచుకోవాల్సిన అవసరం సినిమా రంగం లో ఉన్నవారికి ఎంతో అవసరమన్నారు.సినిమా ప్రీ ప్రొడక్షన్ సమయంలోనే ఒక సినిమాలో ఎక్కడెక్కడ ఈ ఎఫెక్ట్స్ వాడాలి వాటికి అయ్యే ఖర్చు ఎంత అవుతుందనే విషయాలు పూర్తిగా తెలుస్తోంది. దీంతో బడ్జెట్ తగ్గించుకునే అవకాశం ఉంటుంది అన్నారు. అవసరమైన ఖర్చులు తగ్గించుకునే అవకాశం ఉందన్నారు. ఏ ఏ ఎఫెక్ట్స్ కు ఎంత ఖర్చు అవుతుందో అర్థమయ్యే అవకాశం ఉందన్నారు.




### అన్ని అంశాలపై అవగాహన...

సాంకేతిక పరిజ్ఞానం తో సినిమాను ఎంత ఎఫెక్ట్ గా తీయవచ్చునో అనేక సీన్ లను చూపిస్తూ వివరించారు.అందుకోసం ఉపయోగించే సాఫ్ట్ వేర్ లను సైతం చక్కగా వివరించారు.సినిమాకు అవసరం అయిన ఎఫెక్ట్స్ వాడే అవసరం ఉన్నపుడు షూటింగ్ సమయంలోఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలను అద్భుతంగా వివరించారు.

### ఏఐ పై అవగాహన అవసరం

సినిమా రంగంలో ఏఐ గొప్ప గొప్ప మార్పులను తీసుకొచ్చిందన్నారు.అలా వస్తున్న మార్పులను కొత్త కొత్త అంశాల గురించి చెలుసుకుంటే దర్శకులతో పాటు ఇతర సాంకేతిక నిపుణులకు అనేక ప్రయోజనాలు ఉంటాయని అన్నారు.ప్రీప్రొడక్షన్ నుంచి పోస్ట్ ప్రొడక్షన్ వరకు అందుబాటు లో సాంకేతిక పరిజ్ఞానం ఎలా వాడుకోవాలి.ఎలాంటి నిపుణులను ఉపయోగించుకోవాలి అనే విషయాలు పూర్తిగా తెలుస్తాయని అన్నారు. అనంతరం రైటింగ్ రెవల్యూషన్స్ వ్యవస్థాపకులు నాగ వెంకట్ మాట్లాడుతూ రైటింగా రేవులూషన్స్ ద్వారా రైటర్స్ కు, దర్శకులకు అవసరం అయిన ఏ ఐ, విఎఫ్ఏక్స్ ల పై కూడా అవగాహన కల్పిస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయని అందుకే ఈ వర్క్ షాప్ ను రెండు రోజులు నిర్వహించడం జరిగిందన్నారు.అనేక ఆఫ్లైన్, ఆన్లైన్ లో ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారని అన్నారు. గత కొంత కాలంగా తమతో కలిసి నడుస్తున్న వారికి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని అన్నారు. త్వరలోనే ప్రారంభించే సీజన్ 5 ద్వారా సినిమాపై పూర్తి పట్టు సాధించే విధంగా అందరినీ తీర్చి దిద్దుతామని అన్నారు. వర్క్ షాప్ కు నిర్వహించేందుకు సమయం ఇచ్చిన శ్రీనివాస్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com